# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఈనెల 29న శ్రీ శనీశ్వ రాలయంలో విశేష పూజలు

లోపలి పేజీలో


ఏలూరు | సంపుటి:01 | సంచిక:90 | గురువారం | మార్చి 27, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక




**-సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండోరోజు కలెక్టర్ల సమావేశం**

**- జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు వివరించిన కలెక్టర్లు**

**- రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెట్టాలని ఆదేశం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.రెండో రోజు కలెక్టర్ల సదస్సులో జోన్-1 పరిధిలోని ఆరు జిల్లాలపై సీఎం సమీక్షించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్ ను తీసుకున్న సీఎం.. జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా టూరిజం రంగంపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం కోరారు. తాను 30 ఏళ్లుగా పర్యాటకాభివృద్ధి కోసం మాట్లాడుతున్నానని, అప్పుడు తన మాటలను అర్థం చేసుకోని కమ్యూనిస్టులు కూడా ఇప్పుడు టూరిజంపై తనతో ఏకీభవిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. నిన్న తెలంగాణ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడిన విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్రంలో కాస్మోపాలిటిన్ సిటీగా వృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం ఐదు వేల హోటల్ గదులు అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. అదేవిధంగా అనకాపల్లి, అరకు ప్రాంతాల్లో కూడా అధునాతన వసతులతో పర్యాటకులకు ఆతిథ్యం కల్పించాలని కలెక్టర్లకు నిర్దేశించారు.కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాల తో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికం గా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసేవారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం సూచించారు.

**తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్.. శ్రీకాకుళం లాస్ట్**

తలసరి ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**వీఎంఆర్డీఏలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్**

వచ్చే ఏడాదిలోగా నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లను సూచించారు.

మిగతా 2లో

## ఆంధ్రా అవసరాల కోసం ఓ శాటిలైట్ : చంద్రబాబు

2లో



# హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

**-పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు**

**-బ్రిడ్జ నిర్మాణానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్న పవన్**

**-నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని వ్యాఖ్య**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో పవన్ స్పందిస్తూ... తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు.

మిగతా 2లో





## పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతి ..విచారణకు సీఎం ఆదేశం

2

-పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతిపై సీఎం చంద్రబాబు విచారం

- పాస్టర్ మృతిపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని సీఎం ఆదేశం

- ప్రవీణ్ మృతిపై డీజీపీతో మాట్లాడిన సీఎం

## ఆంధ్రా భద్రాచలం ఏకశిలా నగరం

**- పున్నమి వెలుగులో రాముల వారి కల్యాణం**

**- కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు**

ప్రజాభూమిప్రతినిధి,ఒంటిమిట్ట / తిరుపతి,

పురాణాల ప్రకారం త్రేతా యుగంలో శ్రీ రామచంద్రుడు దండకారణ్యంలో సీతా లక్ష్మణ సమేతుడై సంచరించారు. సీతాదేవి దప్పిక తీర్చడానికి భూమిలోకి బాణం వేయగా నీటి బుగ్గ పడింది. అదే ఒంటిమిట్టలోని రామతీర్థమైంది. సీత అన్వేషణ కోసం రావణ సంహారం కోసం శ్రీరామచంద్రునికి సహకరించిన హనుమంతుని పరివారంతో పాటు జాంబవంతుడు కూడా ఉన్నారు. ఆ జాంబవంతుడు సేవించిన సీత లక్ష్మణ సమేత శ్రీ రామచంద్రుడే నేడు ఒంటిమిట్ట ఆలయంలో కొలువై ఉన్నారు. ఒకే రాతిపై శ్రీ సీత రామ లక్ష్మణ దేవత మూర్తులు ఉండడంవల్ల ఒంటిమిట్టను ఏకశిలా నగరం అని కూడా అంటారు.

మిగతా 2లో

## గచ్చిబౌలి భూమిలో గుంటనక్కలున్నాయి : రేవంత్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్

గచ్చిబౌలిలో ఉన్న 400 ఎకరాల భూమిని దాదాపు పాతిక సంవత్సరాల క్రితం బిల్లారావు అనే ప్రైవేటు వ్యక్తికి, ఆయన సంస్థకు నాటి ప్రభుత్వం ఆ భూమిని కేటాయించిందని, అప్పటి నుంచి హెచ్‌సీయూ వద్ద ఆ భూమి లేదని ముఖ్యమంత్రి తెలిపారు. 2006లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూకేటాయింపులను రద్దు చేసిందని ఆయన వెల్లడించారు. అప్పటి నుంచి ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉందని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఆ భూమిని దక్కించుకునే ప్రయత్నాలు చేయలేదని, తాము అధికారంలోకి వచ్చాక సుప్రీంకోర్టుకు వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మిగతా 2లో



## తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు మార్చి 31 వరకే అవకాశం: మంత్రి నాదెండ్ల మనోహర్

-ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్న మంత్రి నాదెండ్ల

-ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

-ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారన్న మంత్రి

2



## 'అప్రజాస్వామికంగా పార్లమెంట్ సమావేశాలు.. కనీసం మాట్లాడనివ్వడం లేదు!'

- లోక్‌సభలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు : రాహుల్ గాంధీ

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే.. 'బుల్డోజర్ యాక్షన్' తప్పదు: యోగి ఆదిత్యనాథ్



ఉత్తర్‌ప్రదేశ్: ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ అదిత్యనాథ్ 'బుల్డోజర్ న్యాయాన్ని' సమర్థించుకున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వ్యక్తులకు, వారికి అర్థమయ్యేలా, వారి భాషలోనే సమాధానం ఇవ్వటం సరైనచర్య అని అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ అధికారం చేపట్టిన 2017 నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మతపరమైన అల్లర్లు జరగలేదని సీఎం యోగి తెలిపారు. భారత్‌లో ఇస్లాం ప్రమాదంలో లేదని, వారి ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే ప్రమాదంలో ఉన్నాయని విమర్శించారు. హిందువులు సురక్షితంగా ఉన్నప్పుడే భారతీయ ముస్లింలు సురక్షితమనే విషయం గుర్తించుకోవాలని సూచించారు. పాకి స్థాన్, బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై యూపీ సీఎం ఆందోళన వ్యక్తంచేశారు."న్యాయాన్ని నమ్మేవారికి న్యాయం జరుగు తుంది. కొందరు స్వయంగా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే, చాలా సార్లు చట్టం పరిధిలోనే వారికి జవాబు ఇవ్వటం జరుగుతుంది.

మిగతా 2లో

# తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న కూటమి సర్కార్



-శ్రీవారి క్షేత్రంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలా?

-అధికారిక ప్రకటనలో సాక్షాత్తు డీఎఫ్ఓనే అంగీకరించారు

-దీనిపై విజిలెన్స్, పోలీస్ యంత్రాంగం ఏం చేస్తోంది?

-పవిత్రమైన పాపవినాశనం జలాల్లో బోటింగ్

-నిఘా కోసమా... పర్యటకం కోసమా...?

-తిరుమలను పర్యాటక కేంద్రంగా మారుస్తున్న చంద్రబాబు

-శ్రీవారి భక్తుల మనోభావాలతో ఆటలాడుతున్నారు

-కూటమి ప్రభుత్వంపై మండిపడ్డ భూమన కరుణాకర్‌రెడ్డి

2

ప్రజాభూమి

## గచ్చిబౌలి భూమిలో గుంటనక్కలున్నాయి

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఆ భూమిని రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగిస్తున్నామని వెల్లడించారు. అభివృద్ధికి కేటాయించిన భూమిలో రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నట్లు, అందులో జీవరాశులు ఉన్నట్లు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. అక్కడ పులులు, సింహాలేమీ లేవని, కొన్ని గుంటనక్కలు ఆ భూమి చుట్టూ చేరి రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ఆ భూమిని అభివృద్ధి కోసమే వినియోగిస్తామని స్పష్టం చేశారు.తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయని కొందరు ప్రచారం చేస్తున్నారని, కానీ అలాంటిదేమీ ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులెవరికీ ఉప ఎన్నికలు వస్తాయనే ఆందోళన అవసరం లేదని తెలిపారు.

ఇలాంటి అంశాల మీద దృష్టి సారించకుండా ప్రజా సమస్యలపై పని చేయాలని హితవు పలికారు. తాను రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించానని ముఖ్యమంత్రి అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, తాము అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## జిల్లాల సమగ్రాభివృద్ధికి ప్రణాళిక : సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

లక్ష మంది పారిశ్రామిక వేత్తలు, వన్ ఫ్యామిలి-వన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే లక్ష్యాలతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం వీఎంఆర్డీఏ భవనా లను సిద్ధం చేసినట్లు విశాఖ జిల్లా కలెక్టర్ చెప్పడంతో వచ్చేనెలలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విశాఖ నగరానికి కావాల్సిన కూరగాయలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పంపేలా కలెక్టర్లు ప్రణాళిక రచించాలని సీఎం సూచిం చారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్ కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్ష మంది గిరిజనులు, 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆంధ్రా అవసరాల కోసం ఓ శాటిలైట్: చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-




ఆంధ్రప్రదేశ్ కలెక్టర్ల సమావేశం రెండవ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త ఆలోచనను పంచుకున్నారు. భవిష్యత్తులో రాష్ట్ర అవసరాల కోసం ఒక ఉపగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. శాటిలైట్‌కు అనుబం ధంగా డ్రోన్లు, సీసీ కెమెరాలు, ఐఓటీ పరికరాలూ ఉంటా యని... వాటిని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో అనుసంధానం చేయవ చ్చనీ చెప్పారు. అలా జరిగితే సమాచార సేకరణతో పాటు రియ ల్ టైమ్‌లో ప్రజలకు సేవలు అందించవచ్చన్నారు.కలెక్టర్ల సదస్సు రెండో రోజు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాట్సాప్ పరిపాలన, రియల్ టైం గవర్నెన్స్, వర్క్ ఫ్రం హోం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. శాటిలైట్ ద్వారా అక్రమాలను కనుగొనడం సులువు అవుతుందని సీఎం వివరిం చారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి మొదలుకొని ప్రభుత్వ ఉద్యో గుల వరకూ అందరి పనితీరునూ అంచనా వేస్తామని చెప్పారు. కోర్టు కేసులు, వివాదాలను త్వరగా పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

## పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతి ..విచారణకు సీఎం ఆదేశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై క్రైస్తవ సంఘాలు పెద్దఎత్తున ఆందోళనకు దిగాయి. ఆయన మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు పెద్దఎత్తున క్రైస్తవ సంఘాలు తరలివచ్చాయి. రోడ్డు ప్రమాదం కాదు హత్య చేశారంటూ ఆరోపించాయి. పాస్టర్ ప్రవీణ్ బంధువుల డిమాండ్ మేరకు పోస్టుమార్టంను పోలీసులు వీడియో రికార్డ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు స్థానిక టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కూడా వచ్చారు. క్రైస్తవ సంఘాలతో మాట్లాడారు. పాస్టర్ మృతిపై ముఖ్యమంత్రి, హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లామని న్యాయం చేస్తామని చెప్పారు.

సీఎం చంద్రబాబు విచారణ : హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లు విచారం వ్యక్తం చేశారు. పాస్టర్ మృతి ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను ఆదేశించినట్లు చంద్రబాబు తెలిపారు. చాగల్లులో జరిగే క్రైస్తవ సభలకు హాజరయ్యేందుకు రాత్రి ద్విచక్ర వాహనంపై రాజమండ్రి వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. వివిధ సంఘాలు పాస్టర్ గారి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, పూర్తిస్థాయి దర్యాప్తు చేయిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

ప్రమాదవశాత్తు జరిగిందా? : పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయిస్తున్నామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డీఎస్పీ స్థాయిలో పోలీసు అధికారుల కమిటీ విచారణ చేస్తోందన్నారు. దీనిని కేవలం యాక్సిడెంట్‌గా మాత్రమే పరిగణించటం లేదన్న మంత్రి, ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుగుతుందన్నారు. రాజకీయంగా, మతపరంగా విద్వేషాలు రగిలేలా వ్యవహరించొద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందన్నారు. ప్రమాదవశాత్తు ఈ ఘటన జరిగిందా? ఏమైనా ఇంటెన్షన్ ఉందా? అన్న దానిపై విచారణ చేస్తున్నామన్నారు. అనుమానాస్పద మృతిగానే ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. ఘటనా స్థలికి సమీపంలో కాల్ డాటా రికార్డులు కూడా తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తు విషయంలో ఎవరికీ ఎలాంటి అభద్రతా భావన అవసరం లేదని మంత్రి అనిత తెలిపారు.

పోస్టుమార్టం వీడియో రికార్డింగ్ : పాస్టర్ ప్రవీణ్ పగాడల మృతి ఆరోపణలపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్‌కు హోంమంత్రి అనిత్ ఫోన్ చేశారు. పాస్టర్ మరణంపై సమగ్ర విచారణ జరపించాలని ఆదేశించారు. పాస్టర్ ప్రవీణ్‌కు ప్రమాదం జరిగిన సమీపంలోని సీసీ టీవీ ఫుటేజీలు పరిశీలించాలని సూచించారు. క్రైస్తవసంఘాలు కోరిన మేరకు పోస్టుమార్టం వీడియో రికార్డింగ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు.

## ఆంధ్రా భద్రాచలం ఏకశిలా నగరం

మొదటిపేజీ తరువాయి

ఈ దేవాలయ నిర్మాణం 14వ శతాబ్దంలో ప్రారంభమై 17వ శతాబ్దానికి పూర్తయినట్లు ఆలయంలో ఉన్న శాసనాలు తెలుపుతున్నాయి. 1356లో బుక్కరాయలు, ఆ తర్వాత కాలంలో విజయనగరాజులు, మట్లి రాజులు క్రమంగా గుడి అంతరాలయం, రంగ మండపం, మహా ప్రాంగణం, గోపురాలు నిర్మించారు. ఆంధ్రా భద్రాచలం అయిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ.శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 2015, సెప్టెంబరు 9న టిటిడి ఆధీనంలోకి వచ్చింది. అప్పటి నుండి పురాతన చారిత్రక ప్రాశస్త్యం గల రామాలయంను ఆర్కియాలజి సర్వే ఆఫ్ ఇండియా అనుమతులు తీసుకుని ఆలయం లోపల, బయట టీటీడీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతి ఏడాది శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సర్వంగా సుందరంగా కల్యాణ వేదిక, కల్యాణాన్ని వీక్షించే భక్తుల సౌకర్యార్థం షెడ్లు, మరుగుదొడ్లు, యాత్రీకుల వసతి సముదాయాలు నిర్మించారు. అదేవిధంగా ఆలయ లోపల పోటు, యాగశాల, పరిసరాల మరమ్మత్తులు, నూతన పుష్కరిణి, వాహన మండపం నిర్మాణం, మాడ వీధులలో సిసి రోడ్లు, డ్రైనేజి తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు మరింత అహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు పరిసరాలలో పచ్చదనం పెంపొందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ జె.శ్యామలరావు ఆధ్వర్యంలో, జెఈవో శ్రీ వి. వీరబ్రహ్మం పర్యవేక్షణలో ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు పున్నమి వెలుగులో అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణాన్ని నిర్వహించేందుకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. కల్యాణానికి విచ్చేసే లక్షలాధి మంది భక్తులకు అవసరమైన తాగునీరు, అన్నప్రసాదాలు, భద్రాత, రవాణా, వైద్యం, పారిశుద్ధ్యం, పార్కింగ్ తదితర అంశాలపై టీటీడీ, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేస్తోంది. రాములవారిపై సాహిత్యం : ఎందరో మహాకవులు తన సాహిత్యం ద్వారా శ్రీరామచంద్రుని కరుణకు పాత్రులయ్యారు. పోతన ఇక్కడే భాగవతాన్ని అనువదించినట్టు తెలుస్తోంది. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట రఘువీర శతకం చెప్పారు. రామభద్రుడు 'రామాభ్యుదయం' రచించారు. నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని వరం పొంది వరకవి అయ్యారు. ఉప్పు గొండూరు వేంకటకవి ఒంటిమిట్ట రశరథరామ శతకం చెప్పారు. వావిలికొలను సుబ్బారావు ఆంధ్రవాల్మీకి రామాయణాన్ని మందర వ్యాఖ్యతో రచించారు. తాళ్లపాక అన్నమయ్య రామునిపై పలు సంకీర్తనలు ఆలపించారు.

## తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు మార్చి 31 వరకే అవకాశం: మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్నారు. కాగా, ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల తెలిపారు.2024 నవంబర్ 01న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం-2 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి తెలిపారు. దీపం-2 పథకంతో ప్రతి పేద వాడి ఇంట్లో దీపపు కాంతులు విరాజిల్లుతున్నాయన్నారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దీపం-2 పథకం రూపొందించాయని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు.ఆ తర్వాత సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ చేయడం జరుగుతుంది.ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.

ప్రతి ఏడాది

ఏప్రిల్-జూలై (01),ఆగష్టు-నవంబర్ (01) ,డిసెంబర్-మార్చి (01) ,మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చు.

ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు

1)ఎల్.పి.జి.కనెక్షన్ కలిగి ఉండటం,2) రేషన్ కార్డ్, 3) ఆధార్ కార్డు ,4). ఆధార్ కార్డుతో రైస్ కార్డు అనుసంధానం అయి ఉండాలి,ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు.

## చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే.. 'బుల్డోజర్ యాక్షన్' తప్పదు

మొదటిపేజీ తరువాయి

ఏ విధంగా అర్థమవుతుందో ఆ భాషలోనే వారికి అర్థమయ్యేలా చేయాలి. సంబల్‌లో అన్ని చోట్ల తవ్వి ఆలయాలను గుర్తిస్తాం. ఎన్ని ఉంటే అన్ని వెతుకుతాం. అన్ని బయటికి తీస్తాం. దేవుడు ఇచ్చిన కళ్లతో సంబల్‌లో ఏం జరిగిందో చూడాలని ప్రపంచాన్ని కోరుతాం. దేశంలో ముస్లింలు ప్రమాదంలో లేరు. వారి ఓటు బ్యాంకు రాజకీయం ప్రమాదంలో ఉంది. ఏ రోజైతే భారతీయ ముస్లింలు తమ పూర్వీకులను అర్థం చేసుకుంటారో, ఆ రోజు నుంచి వారిని ఆడించేవారి ఆటలు సాగవు. తమ ఉనికిని కాపాడుకునేందుకు కొందరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుంటారు. హిందువులు సురక్షితంగా ఉన్నప్పుడే భారతీయ ముస్లింలు సురక్షితమని గుర్తించుకోవాలి. గతంలో కశ్మీర్‌లో, ఇప్పుడు బంగ్లాదేశ్‌లో ఏం జరిగిందో తెలుసుకదా! పాకిస్థాన్‌లో ఏమైయింది? 1947కు ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్ భారత్‌లో భాగంగా ఉండేవి. ఇది చరిత్ర. భారత్‌లో ఇస్లాం ప్రమాదంలో ఉందని మాట్లాడుతున్నవారు ఇక్కడ హిందువులను కూడా వ్యతిరేకించారు. భారత్‌లోనే వారు హిందువులను వ్యతిరేకిస్తున్నారంటే పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. వారి మానసిక స్థితి ఏమిటో అంచనా వేయవచ్చు' అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు.

## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

మొదటిపేజీ తరువాయి

ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## ఉద్దాన ఆడబిడ్డగా మాట ఇస్తున్న

ప్రజా భూమి పలాస: జీడి మద్దతు ధరకు కృషి రైతుల కష్టాన్ని నేరుగా చూశా వాగ్దానం ఆడబిడ్డగా మాట ఇస్తున్న వారు ఎంతో కష్టపడి పండిస్తున్న జీడిపంటకు మద్దతు ధర కల్పనకు కృషి చేస్తున్న జీడి పంటలను కేంద్ర ప్రభుత్వం నమోదు చేసిన పంటల జాబితాలో చేర్పించేం దుకు త్వరలో ఢిల్లీకి వెళ్తున్నాం మారుతున్న కాలానుగుణంగా జీడిపంట సస్యరక్షణ విధానాలను కూడా రైతులకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఉంది చీడపీడలను నివా రించి అధిక దిగుబడి సాధించేందుకు ప్రణాళికలు తయా రు చేస్తున్నాం పలాసలు జీడి పరిశోధన బోర్డును ఏర్పాటు చేయనున్నాం. దీంతో నేలైన వంగడాలను సృష్టించి రైతులకు మరింత బాచుటగా నిలువను ఉన్నాం ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే అంశాల్లో ఒకటైన జీడికి మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పునరుద్ధించారు కాశీబుగ్గలు ఓ ప్రైవేటు అతిథి గృహంలో మంగళవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యం లో జీడీ కొబ్బరి అంశాలపై నిర్వహించిన జిల్లాస్థాయి సమస్యలు ఎమ్మెల్యే శిరీష పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతంలోనే తాను పుట్టానని ఇక్కడ జీడి రైతులు బాధలు తనకు తెలుసునని వారి కష్టాలను తీర్చేందుకు ఎన్నికల్లో తానిచ్చిన మాటకు కట్టుబడి ఉన్నట్లు పునరుద్ధరించారు ఇప్పటివరకు జీడిపెక్కులకు స్పష్టమైన మద్దతు ధర లేదని ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటివరకు జీడిపెక్కులకు స్పష్టమైన మద్దతు ధర లేదని ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర పాత్యం నాయుడు కేంద్రమంత్రి కింద రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు వారి సహకారంతో త్వరలోనే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొచ్చే దిశగా ప్రణాళికలు వేస్తున్నట్లు చెప్పారు ఇచ్ఛాపురం పలాస నియోజకవర్గాల్లో అధికంగా జీడీకు కొబ్బరి పంటలపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు అలాగే పలాస నియోజకవర్గంలో జీడి బోర్డు ఇచ్ఛాపురం నియోజకవర్గం లో కొబ్బరిబోర్డు చేసేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు ఉద్యాన శాఖ అధికారులు పలాస వజ్రపు కొత్తూరు మండలాల్లో రెండు రోజులు పాటు పర్యటించనున్నారు వారిచ్చిన శిక్షణ సాంకేతిక పరిజ్ఞానంతో జీడిపంటపై మరిన్ని మెలకువలు నేర్చుకోవాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్ వి వి ప్రసాద్ బాపట్ల శాస్త్రవేత్తలు కే ఉమామహేశ్వరరావు జి సావిత్రి పలాసకాశీబుగ్గ పి సి ఎం ఎ అధ్యక్ష కర్యదర్శులు మళ్ళాశ్రీనువసులు ఉన్నారు.

## 'అప్రజాస్వామికంగా పార్లమెంట్ సమావేశాలు.. కనీసం మాట్లాడనివ్వడం లేదు!'

న్యూఢిల్లీ: పార్లమెంటు సమావేశాలు అప్రజాస్వామికంగా నడుస్తున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. లోక్‌సభలో మాట్లాడేందుకు తనకు కనీసం అవకాశం కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సభ గౌరవాన్ని కాపాడేందుకు సభ్యులు విధివిధానాలు పాటించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కోరిన తర్వాత రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.స్పీకర్ తనపై వ్యాఖ్యలు చేశారని, తనకు ప్రసంగించే అవకాశం ఇవ్వకుండానే సభను వాయిదా వేశారని రాహుల్ గాంధీ చెప్పారు. గతవారం కూడా ఇలానే తనను మాట్లాడనివ్వలేదని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు మాత్రం ఇది సరైన మార్గం కాదన్నారు. ఏం జరుగుతోందో తనకు తెలియడంలేదని, మాట్లాడేందుకు అనుమతి కోరినా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడికి సభలో ప్రసంగించే అవకాశం ఇవ్వడం సంప్రదాయమని గుర్తు చేశారు. బుధవారం లోక్‌సభ వాయిదా అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేతలతో సహా 70 మంది ఆ పార్టీ ఎంపీలు స్పీకర్‌ని కలిసి చర్చించినట్లు హస్తం పార్టీ వర్గాలు వెల్లడించాయి."నేను ఎప్పుడు లేచి నిలబడినా మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు. మేం చెప్పాలనుకొనే అంశాలను లేవనెత్తేందుకు మాకు అనుమతి ఇవ్వడంలేదు. నేనేమీ చేయలేదు. ఒక్కమాట కూడా మాట్లాడకుండా కూర్చున్నా. ఏడెనిమిది రోజుల నుంచి నన్ను మాట్లాడేందుకు అనుమతించడం లేదు. ఇదో కొత్త ఎత్తుగడ. ప్రతిపక్షానికి ఇక్కడ చోటులేదు. ఇటీవల ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడినప్పుడు నేను నిరుద్యోగం గురించి మాట్లాడాలనుకున్నా, కానీ మాట్లాడేందుకు అనుమతించలేదు. మమ్మల్ని మాట్లాడేందుకు అనుమతించకపోవడం అప్రజాస్వామికం" అని రాహుల్ గాంధీ అన్నారు.

నిబంధనలు పాటించాల్సిందే!

మరోవైపు, బుధవారం సభా కార్యకలాపాల సమయంలో స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, సభా గౌరవాన్ని కాపాడేందుకు నిబంధనలు పాటించాలని సభ్యులకు సూచించారు. సభలోని సభ్యులు హుందాగా వ్యవహరించాలని సూచించారు. సభ్యుల ప్రవర్తన ఈ సభ ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా లేదని అనేక సందర్భాల్లో తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ సభలో తండ్రీ కూతురు, తల్లీ కుమార్తె, భార్యా భర్తలు సభ్యులుగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో ప్రతిపక్ష నేత 349 రూల్ (సభలో సభ్యులు పాటించాల్సిన ప్రవర్తనా నియమావళిని సూచించే నిబంధన) ప్రకారం నడుచుకుంటారని తాను ఆశించినట్లు తెలిపారు.

## తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న కూటమి సర్కార్

ప్రజాభూమిప్రతినిధి,తిరుపతి:

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతోందని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. తిరుపతి క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పవిత్రమైన పాపవినాశనం జలాల్లో బోటింగ్ నిర్వహించడం శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బోటింగ్ పర్యాటకం కోసం చేశారా? లేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా కోసం చేశారా అనే దానిపై టీటీడీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరుమలలో కూటమి ప్రభుత్వం మరో ఘోర అపచారానికి పాల్పడింది. వెంకటేశ్వరస్వామి ఆలయ క్షేత్రాన్ని పరిరక్షిస్తామని ప్రచారం చేసుకుని ఓట్లు దండుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీవారి ఆలయ పవిత్రతను భ్రష్టు పట్టిస్తున్నారు. నిన్న పాపవినాశనం డ్యాంలో తిరుమల చరిత్రలోనే తొలిసారిగా బోటింగ్ జరిగింది. దీనిపై సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడంతో అటవీశాఖ సిబ్బంది బోటింగ్ ట్రైల్ రన్ నిర్వహించినట్లు, పర్యాటక కేంద్రంగా మార్చాలనే ఉద్దేశంతోనే ఈ బోటింగ్ ట్రైల్ నిర్వహించారని తెలుగుదేశంకు వంతపాడే ఎల్లోమీడియా పత్రికలు రాశాయి. దీనిపై వివాదం తలెత్తడంతో అటవీశాఖ అధికారి వివేక్ స్పందిస్తూ డ్యాం పరిధిలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయనే సమాచారంతో తనిఖీల కోసమే బోటింగ్‌ను నిర్వహించామని ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రాంతం పూర్తిగా తిరుమల తిరుపతి అటవీశాఖ పరిధిలోకి వస్తాయి. ఈ వివేక్ అనే అధికారి టీటీడీ పరిధిలోని అటవీశాఖ అధికారి అయితే ఆయనతో కాకుండా ఇటువంటి సీరియస్ అంశంపై టీటీడీ ఈఓ, జేఈఓ స్థాయి అధికారులే వివరణ ఇస్తారు. అలా కాకుండా డీఎఫ్ఓతో వివరణ ఇప్పించడం వెనుక మతలబు ఏమిటీ?కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరుమలలో ఎన్నో దురాగతాలు జరుగుతున్నాయనేది డీఎఫ్ఓ వివేక్ అనే అధికారి ప్రకటనతోనే బయటపడ్డాయి. పవిత్ర క్షేత్రంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతుంటే విజిలెన్స్, పోలీస్ యంత్రాంగం ఏం చేస్తోంది? టీటీడీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? తిరుమలలో చట్టవ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయనే సమాచారంతోనే బోటింగ్ ద్వారా నిఘా నిర్వహించామని అధికారులు అంగీకరిస్తున్నారు. తాజాగా జరిగిన ట్రైల్ రన్‌లో పాల్గొన్న అటవీ సిబ్బంది ఎవరో బయటపెట్టాలి. ఆ బోట్లలో నడిపిన వారు కాకుండా, దానిలో కూర్చున్న వారు అటవీశాఖ సిబ్బందేనా? ఆ ఫోటోలను బట్టి చూస్తే ఈ బోట్లను టూరిజం విభాగం వారే నడిపినట్లుగా తెలుస్తోంది. ఇటీవల తిరుమలకు సీఎం చంద్రబాబు వచ్చినప్పుడు రాష్ట్రంలో టూరిజాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసే ఆలోచనలో భాగంగా ఆలయాల్లో టూరిజాన్ని ప్రోత్సహిస్తానని ప్రకటించారు. టూరిజం అంటేనే విలాసం, విహారం. ఆధ్యాత్మిక యాత్రలు వేరు, టూరిస్ట్ యాత్రలు వేరు. చంద్రబాబు ప్రకటించిన తరువాత ఈ బోటింగ్ జరిగిందంటేనే ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అధ్వాన్న పరిచి, పర్యాటక కేంద్రంగా మారుస్తున్నారని అర్థమవుతోంది. టూరిజం కోసం ట్రైల్ రన్ అని ఒకరు, కాదూ చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిఘాకోసం అంటూ అటవీశాఖ అధికారి ప్రకటించడం వెనుక ఉన్న కారణం ఏమిటో చెప్పాలి. ఈ వ్యవహారం టీటీడీకి తెలిసి జరిగిందా? తెలియకుండా జరిగిందా అనే దానిపై స్పష్టత ఇవ్వాలి.

అటవీశాఖ మంత్రి పవన్ స్పందించాలి

ఈ వ్యవహారంపై అటవీశాఖ మంత్రి కాషాయాంబరధారి, పవనానందల స్వామి వివరణ ఇవ్వాలి. గత కొంతకాలంగా తిరుమల పవిత్రతను దెబ్బతీసే ఇటువంటి ఘటనలు జరుగుతున్నా పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదు. సనాతనధర్మాన్ని మౌనంతో సాధించాలని ఆయన భావిస్తున్నారని అనుకోవాలా? అటవీశాఖ పూర్తిగా పవన్ కళ్యాణ్ ఆధీనంలోనే ఉంది. తన శాఖ పరిధిలో జరుగుతున్న ఈ ఘటనలపై ఆయన ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు? తిరుమలపై ప్రభుత్వం అవకాశం ఇస్తున్నందునే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. తిరుమల ఆలయ పవిత్రతను దెబ్బతీయడానికే కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందా?

అక్టోబర్,



ప్రజాభూమి



# డోలీల రహిత జిల్లాగా మార్చడానికి ప్రయత్నాలు

## కందుల సాగును ప్రోత్సహిస్తున్నాంవెయ్యి ఎకరాల్లో నిమ్మగడ్డి సాగు

## తలసరి ఆదాయం పెంచే దిశగా చర్యలు

## పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

పార్వతీపురం మన్యం జిల్లాను డోలీల రహిత జిల్లాగా మార్చడానికి ప్రణాళికాబద్దంగా పనిచేస్తున్నామని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరు శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతిపైన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాలో గిరిజనం ఎక్కువగా ఉన్నారని, కొండ ప్రాంతాల్లో రహదారి సదుపాయం లేకు డోలీలు ఉపయోగిస్తున్నారని, ఆ పరిస్థితి కనిపించకుండా ఉండేలా రహదారి సదుపాయం కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. 250 మంది ప్రజలున్న ఆవాసాలకు కూడా రహదారి సదుపాయం కల్పించాలనే దిశగా ప్రణాళికలు రూపొందించామన్నారు. అరకు కాఫీ బ్రాండ్ ఇమేజ్ వచ్చిందని అలాగే మన్యం ప్రాంతంలో జీడిపప్పు సాగును ప్రోత్సహించి ఇక్కడి జీడికి కూడా బ్రాండ్ ఇమేజ్ వచ్చేలా చేస్తామన్నారు. అపరాల సాగును కూడా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో అనీమియా ఎక్కువగా ఉందని దాన్ని కూడా తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కంటైనర్లలో హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లా తలసరి ఆదాయం రూ.1.67లక్షలుగా ఉందని దాన్ని వచ్చే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.1.94 లక్షలకు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా ప్రగతికి పర్యాటరంగం ఎంతో దోహదపడుతుందని, పర్యాటక రంగంలో జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించామన్నారు. జిల్లాలో ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణ పనులు 60శాతం పూర్తి కావచ్చాయని తెలిపారు.

# బోగాపురం విమానాశ్రయం పనులు 70 శాతం పూర్తి

## ఫైవ్ స్టార్ హొటల్ నిర్మిస్తోంది

## తారకరామా ప్రాజెక్టును పూర్తి చేసి బోగాపురం నీళ్లిస్తాం

## ప్రతి పోలీసు స్టేషన్ కు ఒక డ్రోన్ ఏర్పాటు చేస్తున్నాం

## విజయనగరం జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు దాదాపు 70 శాతం పూర్తి అయ్యాయని విజయనగరం జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతి గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాను మ్యాంగో క్లస్టర్ జోన్ ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. బోగాపురం విమానాశ్రయం నిర్మాణపనుల కారణంగా జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరముందని ఈ డిమాండుకు తగ్గట్టు జిల్లాలో ఇసుక లభ్యతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోగాపురం విమానాశ్రయానికి దగ్గర్లో ఒక ఫైవ్ స్టార్ హొటల్ కూడా రాబోతోందన్నారు. బోగాపురం విమానాశ్రయం పూర్తయిన తర్వాత విమానాశ్రయానికి రోజుకు 5 ఎంఎల్డీ నీళు సరఫరా చేయాల్సి ఉంటుందని, దీనికోసం తారకరామా ప్రాజెక్టును పూర్తిచేయాల్సిన అవసరముందని, ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్లో ఒక డ్రోన్ ఏర్పాటు చేస్తున్నాం. విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పైడితల్లి ఆలయం, రామతీర్థంలు పర్యాటక ఆధ్యాత్మిక క్షేత్రాలుగా అభివృద్ధి చేసి పర్యాకరంగంలోనూ జిల్లాలో ఆదాయం పెంచుతామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గిరిజన విశ్వవిద్యాలయంలో జూన్ నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని చెప్పారు.

# పారదర్శకంగా వృత్తి పన్ను వసూళ్లు

## - కార్పొరేషన్ పరిధిలో ఏప్రిల్ 1 నుంచి వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వృత్తి పన్ను వసూలు

## - రాష్ట్ర పన్నుల జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ



వృత్తి పన్ను వసూళ్లను సరళీకృతం చేసి మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని విజయవాడ 1, 2 డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వృత్తి పన్నుదారుల నుంచి పన్నుల వసూలును పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూళ్లను వాణిజ్య పన్నుల శాఖకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.63 జారీచేసిందని, ఇది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందన్నారు.

వివిధ వర్గాలకు చెందిన వేతన జీవులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు వారికి నిర్దేశించిన రేట్ల ప్రకారం వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. దుకాణ యజమానులు, రూ. 10 లక్షల కంటే అధిక వార్షిక టర్నోవర్ ఉన్న జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు నెలకు రూ. 15 వేల కంటే ఎక్కువ జీతం చెల్లిస్తున్న యజమానులు ఉద్యోగుల తరఫున ప్రభుత్వానికి వృత్తి పన్ను చెల్లించాలని ఆయన వివరించారు. 2025, మార్చి పన్ను కాలానికి (2025, ఏప్రిల్‌లో దాఖలు చేయాల్సిన) నెలవారీ ప్రొఫెషనల్ ట్యాక్స్ రిటర్న్‌ను https://myprofessiontax.apct.gov.in/ptax వెబ్‌సైట్లో లాగిన్ అయి దాఖలు చేయాలని జాయింట్ కమిషనర్ ప్రశాంత్ కుమార్ తెలిపారు.

# ఔట్ ఫాల్ డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయండి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



అవుట్ ఫాల్ డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి అని అన్నారు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా టికిల్ రోడ్, పినమనేని పాలీ క్లినిక్ రోడ్, కృష్ణవేణి రోడ్, పటమట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జరుగుతున్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని రానున్న వర్షాకాలంలో, వర్షపు నీటి నిల్వలు రోడ్డు మీద నిలవకుండా సైడ్ కాలువలో నిరంతరాయంగా ప్రవహించేటట్టు అధికారులు డిసిల్టింగ్ పనులు ఎప్పటికప్పుడు చేసుకుంటూ ప్రతినిత్యం పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పటమట లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, కిచెన్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఉండేటట్టు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సరఫరా, వాడుకునేటి సరఫరా నిత్యం అధికారులు పర్యవేక్షిస్తుండాలని, ఎండాకాలంలో ప్రజలకు కావాల్సిన అవసరాలకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ హుండి ఆదాయం రూ" 6,21,058/- లు..!

ప్రజాభూమి,చంద్రగిరి:

చంద్రగిరి గ్రామ దేవత మూలస్థానం ఎల్లమ్మ దేవస్థానం నందు జనవరి 9వ తేదీ నుండి మార్చి 26వ తేదీ వరకు భక్తులు హుండీలలో వేసిన కానుకలనుతిరుపతి దేవాదాయ, ధర్మాదాయశాఖడివిజన్‌తనిఖీదారు పి. ఫణి రాజశయన వారి సమక్షంలో కొన్ని లెక్కించగా రూ"6,21,058/-లునగదు, బంగారు28 గ్రాముల600 మిల్లీగ్రాములు, వెండి 218గ్రాముల 350మిల్లీగ్రాములు వచ్చినది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది,మరియు ఉత్సవ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,తో పాటు సభ్యులు పాల్గొన్నారనిఆలయ కార్యనిర్వాహణాధికారి కే. మమతతెలిపారు.అలాగేకొత్త చెర్లోపల్లిశ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు 2024అక్టోబర్ 23 తేదీనుండి 2025 మార్చి 26వ తేదీ వరకు భక్తులు హుండీలో వేసినకానుకలను తిరపతి దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజన్తనిఖీదారు పి.ఫణిరాజ శయనసమక్షంలో హుండి లెక్కించగా రూ"1,86,341/- లునగదు వచ్చిందని కార్యనిర్వాహణాధికారి అధికారికే.మమత తెలిపారు.

# క్రీడల బలోపేతమే ధ్యేయం

## - అసోసియేషన్లు క్రీడా కార్యకలాపాలను విస్తృతం చేయాలి

## - ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి

## శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

క్రీడల బలోపేతమే ధ్యేయంగా అసోసియేషన్లు తమ కార్యకలాపాలను విస్తృతం చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో ఏపీ హాకీ, ఖోఖో అసోసియేషన్ల నిర్వాహకులతో బుధవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ల కార్య కలాపాలు, సమస్యలు, క్రీడల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. అనంతరం శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ అసోసియేషన్లు బలోపేతమ వ్వాలని, అలాగే జిల్లాల్లో సైతం కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. స్పోర్ట్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను మాత్రమే కాకుండా స్టేట్ అసోసియేషన్, జిల్లా అసోసియేషన్లు కూడా క్యాలెండర్లను తయారుచేసి



సమర్థవంతంగా క్రీడలను నిర్వహించాలన్నారు. ఖోఖో బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, ఒక ప్రాంతానికే ఖోఖోను పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో సైతం ఖోఖో క్రీడను నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఖోఖో, హాకీ క్రీడలకు ఉన్న బ్రాండ్‌ను అసోసియేషన్లు ఎప్పుడైతే ప్రచారం చేస్తాయో మారుమూల ప్రాంతాలకు సైతం క్రీడలు వేగవతంగా చేరతాయన్నారు. హాకీ క్రీడకు ప్రసిద్ధి చెందిన ఏపీ నేడు వెనుకంజలో ఉందని, హాకీ అసోసియేషన్ పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లోనూ హాకీని నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, హాకీకి పూర్వవైభవం తీసుకొచ్చే విధంగా అసోసియేషన్ కృషి చేయాలన్నారు.

### అసోసియేషన్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..

క్రీడా అసోసియేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. అసోసియేషన్లు ఆర్థికంగా పుంజుకోవాలని, ఆర్థిక పరిపుష్టి కలిగిన వ్యక్తులను, ఔత్సాహికులను అసోసియేషన్లలో భాగస్వామ్యం చేయాలన్నారు. క్రీడాకారులను గుర్తించడంతోపాటు క్రీడలను దత్తత తీసుకునేవిధంగా పీపీపీ విధానాన్ని ముందుకుతీసుకెళ్లాలన్నారు. కొత్త క్రీడాకారులను తయారుచేసేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. క్రీడల ద్వారా కొలువుల సంఖ్యను పెంచాలన్నారు. క్రీడాయాప్‌ను ఆయా క్రీడా అసోసియేషన్లు ముందుకు తీసుకెళ్లాలని, క్రీడాయాప్ వల్ల కలిగే ప్రయోజనాలను క్రీడాకారులందరికీ తెలియ జేయాలని అన్నారు. దాతలు ముందుకొచ్చి క్రీడలను, క్రీడాకారులను దత్తత తీసుకోవడంతోపాటు క్రీడలను ప్రోత్సహించేందుకు అవసరమైన నిధులను సమకూర్చేలా అసోసియేషన్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్.సీతారామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, ఏపీ హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాణక్యరామ్, సెక్రటరీ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పీఠాపురం లో కార్యకర్తే అధినేత కార్యక్రమం-కార్యకర్తల సమస్యలు తెలుసుకున్న వర్మ

: ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నాడు ఉదయం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పార్టీ కార్యాలయం నందు "కార్యకర్తే అధినేత" సమస్యలకు పరిష్కారం కార్యక్రమం జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు నిర్వహించడం జరిగింది. సుమారుగా కార్యకర్తలు నుండి వచ్చే 100 పిర్యాదులను స్వీకరించడం జరిగింది. ఇలాంటి నిర్ణయానికి శ్రీకారం చుట్టిన లోకేష్ కి ధన్యవాదములు తెలియజేసారు. మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనువాస్ మంత్రివర్యులు నారా లోకేష్ చాలా బ్రహ్మాండమైన నిర్ణయం తీసుకుని, ఈ కార్యక్రమానికి శ్రీకారం చేసారు, ప్రతి బుధవారం నియోజకవర్గంలో కార్యకర్తల, ప్రజలు సమస్యలు పరిష్కారానికి సమావేశమై అర్జీలు స్వీకరించడం, అదే విధంగా ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలను అభినందించడం ఉంటుందని అన్నారు. కార్యకర్తలు పార్టీ కోసం, పార్టీ పునాదులు బలంగా నిలబెట్టడం కోసం, వైసిపి ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాడినందుకు, అప్పటి ప్రజాప్రతినిధులు అందరిపై కేసులు మోపి, దౌర్జన్యంగా అన్యాయంగా అరెస్ట్ లు చేసి, స్టేషన్ లో పెట్టి, వైసిపి పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చాలా నష్టపోయరని, చాల ఇబ్బందులు ఎదురుకున్నారని తెలిపారు. అక్రమంగా అన్యాయంగా కేసులు బనాయించడం, అభివృద్ధి పనులు చేస్తుంటే పనులు జరగకుండా నిలిపివేయడం, తెలుగుదేశం పార్టీ వారికీ వసతులు ఇవ్వకుండా అప్పటి ప్రజాప్రతినిధులు , హౌసింగ్, పెండింగ్ బిల్లులు, సి.సి.రోడ్లు, కనీసం పాస్ బుక్స్ కానీ ఎన్నో ఇబ్బందులు పెట్టడం జరిగిందిని ఈ సందర్భంగా గుర్తుకు చేసారు. ఎక్కువగా గత హయాంలో అక్రమంగా నమోదు చేసిన కేసులను రద్దు చేయాలనీ, 2014-19 సమయంలో గృహ నిర్మాణములు చేసిన వారికీ బిల్లులు రానివారికి బిల్లులు విడుదల చేయాలనీ, 2019-24 సమయంలో కేవలం తెలుగుదేశం పార్టీకి చెందినా వారని ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా పక్కన పెట్టడం, 2024 లో పార్టీ అధికారంలోకి వచ్చిన కానీ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అధికారులు వద్ద కలుగుతున్న అవమానాలు గుర్తించాలని, కార్యకర్తలు సంక్షేమమ కోరడం, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం కలిపించమని మరియు నియోజకవర్గంలో ఉఫాది హామీకి సంభందించి ప్రతీ విషయం ఇంకాను వైసిపి చేతిలోనే కలదని పలు రకాల సమస్యలను అర్జీ రూపంలో తెలియపరిచారని, వచ్చిన అర్జిలను సంభందిత అధికారులకు ఈ మెయిల్ లేదా వాట్సప్ లో పంపి సమస్య పరిష్కారం కొరకు కృషి చేసామని తెలిపారు. ప్రపంచంలో కోటి మెంబెర్షిప్ కలిగిన పార్టీ తెలుగుదేశం అని, ఏ పార్టీకి కూడా ఇంత మంది సభ్యత్వం కలిగి లేరని, కోటి మంది వన్నెమూక తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. మొట్టమొదటి సరిగా కార్యకర్తలకు ఇన్సూరెన్స్ కలిపించారు. ప్రమాదసాతు మరణించిన వారికీ 5 లక్షలు ఆర్థిక సహాయం అందించడం, రాష్ట్రం అభివృద్ధి కోసం అహర్నిశలు చంద్రబాబు కష్టపడుతుంటే, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కోసం, కార్యకర్తలు కుటుంబ సభ్యులు కోసం, పార్టీ అభివృద్ధి కోసం మన భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ నాయకుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏమి చేయాలి, వారిని ఎలా ఆదుకోవాలని ఒక ఆలోచనతో పార్టీని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. యువగలం పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు, రైతాంగ సమస్యలు, మత్స్యకార సమస్యలు, చేనేత కార్మికుల సమస్యలు, ఈ సమస్యలు తెలుసుకుంటూ ఎక్కడక్కడ ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయో వింటూ, నిరుద్యోగ యువతకు హామీలు ఇస్తూ పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. ఈ పాదయాత్ర వలనే తెలుగుదేశం పార్టీ నేడు అధికారంలోకి వచ్చిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు. ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మరియు బిజెపి ఎంపీ పురుందేశ్వరి 2047 విజన్ తో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ఏ విధంగా వెళ్ళాలని ఒక ఆలోచనతో ముందుకు తీసుకువెళ్తా ఉన్నారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల, టౌన్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్, నీటి సంఘం చైర్మన్స్, సమన్వయక కమిటి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గంపేట పోలీస్ వారి మజ్జిగ, మంచినీళ్లు చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రాణాలను కాపాడుకోండి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట





జగ్గంపేట కూడలిలో గల పోలీస్ స్టేషన్ పక్కన జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసవి కాలం మొత్తం బాటసారులకు, ప్రయాణికులకు మజ్జిగ, చల్లని మంచినీళ్లు అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ను జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, ఎస్సైలు రఘునాథరావు, శివ నాగబాబు, సతీష్ మంచి కార్యక్రమం తీసుకున్నారని వేసవికాలంలో ఎండ వేడిని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరికి మజ్జిగ మంచినీళ్లు పంపిణీ చేసేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు వారందరినీ కూడా అభినందిస్తున్నానని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ పై ప్రయాణం చేయరాదని, రోడ్డు దాటేటప్పుడు కంపల్సరీ వాహనాలను చూచుకుని దాటాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ముఖ్యంగా హైవేపై వాహనాలు నిలుపుదల చేయకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని, అతివేగం గా ప్రయాణం చేయవద్దని మీ ప్రాణాలు కాపాడుకుని మీ కుటుంబంతో సంతోషంగా జీవించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, పైడిపాల సూరిబాబు, మండపాక అప్పన్న దొర, తొట్టిపూడి నాగేశ్వరరావు, దేగల సత్తిబాబు, నంద చిరంజీవి, చందక శంకర్, గుమ్మల్ల అనంత లక్ష్మి, అధిక సంఖ్యలో నాయకులు, పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆవుల మృతికి పంచాయతీ అధికారులే బాధ్యత వహించాలి

## - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆవులు మృతి చెందుతున్నాయని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ ఆరోపించారు. ఈ మేరకు స్థానిక సాయిబాబా దేవాలయం ఎదురుగా ప్రమాదవశాత్తు గోతిలో పడి మృతి చెందిన ఆవుకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు దాదాపు పది ఆవులు మృతి చెందాయని పలుమార్లు పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం గా ఉన్నాయి, వాటిని గోశాలలకు తరలించాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. జంతు సంరక్షణ చట్టం క్రింద ఆవులను విచ్చలవిడిగా వీధుల్లో కి తోలుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి భవిష్యత్తు లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. గోవులలో సమస్త దేవతలు నిక్షిప్తమై ఉన్నాయని ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, మునగల వెంకటరమణ, ప్రసాద్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, రాజారామ్, వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జగ్గంపేటలో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన సదస్సు

ప్రజా భూమి జగ్గంపేట

జగంపేట మండలం జగ్గంపేట గ్రామంలోని రైతు భరోసా కేంద్రం 2లో భూసార పరీక్ష ఫలితాలపై మరియు ఎరువుల వినియోగం గురించి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ హరి, డిఆర్సి ఏవో సంజీవ్ కుమార్ మరియు భూసార పరీక్ష కేంద్రం ఏవో పవిత్ర రైతులకు శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా వారు భూసార పరీక్షలు అనంతరం ఫలితాలను ఆధారంగా చేసుకుని రైతులు తమ పొలంలో ఎంతెంత మోతాదులో ఎరువులు వేయాలో వాళ్లకి వివరంగా తెలియజేశారు. సమస్యాత్మక భూములు ఏమన్నా ఉన్నట్లయితే చౌడు భూములు ఆమ్ల భూములు రైతులకు అక్కడ చేపట్టవలసిన యాజమాన్యం గురించి తెలియజేశారు. రైతులు తప్పనిసరిగా తమ పొలాల్లో పచ్చిరొట్ట ఎరువులు వేయాలని తద్వారా, భూసారం పెరుగుతుందని తెలియజేశారు. ప్రస్తుత దినాల్లో భూసారం చాలా తక్కువగా ఉంది కాబట్టి రైతులందరూ భూమిని సారవంతంగా చేసుకోవాలని దానికి అనుగుణంగా మనకి దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు. ప్రతి మూడు పంటలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకోవాలని దమ్ములో తప్పనిసరిగా ముడి జింకు ను ఎకరాకు 20 కేజీలు ప్రతి మూడు పంటలకు ఒకసారి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు



# పునరావాస కాలనీల సమస్యలను పరిష్కరిస్తాం

## రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



పోలవరం నియోజకవర్గం లోని పునరావాస కాలనీలలో,, గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు స్పష్టం చేశారు. మండలంలోని బూసరాజుపల్లి తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొరగం శ్రీనివాసులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రజలు హాజరై రోడ్లు, మంచినీరు, ఆర్%ఢ% ఆర్ మరియు పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై వినతులు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి, ఆయా సంబంధిత శాఖల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం సుపరి పాలన దిశగా కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని, అదేవిధంగా ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకు వెళ్తానని నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందరూ బాగుండేలా పాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు అనపర్తి వెంకటనారాయణ బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు సోంబాబు, గద్దె అబ్బులు, తదితరులు పాల్గొన్నారు

# వీరభద్ర స్వామి హుండీల లెక్కింపు 3,51, లక్షల రూపాయల ఆదాయం

ప్రజా భూమి, కామవరపుకోట



ప్రసిద్ధిగాంచిన కామవరపుకోట శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం బుధవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఈ లెక్కింపులో 3 లక్షల 51 వేల 600 రూపాయలు హుండి ద్వారా ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించారు. సంవత్సరానికి గాను ఈ ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ఆలయ నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయం పైన రైతులకు అవగాహన సదస్సు ఏ డి ఏవి నాగ కుమార్

ప్రజాభూమి, కామవరపుకోట




వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం కోసం రైతులు అన్ని రకాల సేవలు ఉపయోగించుకోవాలని ఏ డి ఏవి నాగ కుమార్ అన్నారు.కామవరపుకోటలో ఖరీఫ్ –2025 సీజన్ కోసం మండల స్థాయి వార్షిక కార్యాచరణ ప్రణాళిక ( కేఏపీ) పై సమావేశం నిర్వహించారు.ఇందులో కామవరపుకోట,టీ .నర్సాపురం వ్యవసాయ శాఖ,ఉద్యాన శాఖ, డిఆర్డిఏ శాఖ,ప్రకృతి వ్యవసాయ వంటి ముఖ్యమైన విభాగాలు పాల్గొన్నాయి. ఈ సమావేశం వివిధ శాఖల ప్రయత్నాలను సమన్వయపర్చే లక్ష్యంతో, సహజ వ్యవసాయ అభివృద్ధిని విజయవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. పిఎండిఎస్ 30 రకాల విత్తనాల ప్రాముఖ్యతను,భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం,రైతుల ఆదాయాన్ని ఎలా పెంపుదల గురించి మాట్లాడడం జరిగింది. గ్రామ సంఘాల,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యొక్క విధులు,బాధ్యతలు చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ డి ఏ బీ. నాగకుమార్, డిపిఎం బి . వెంకటేష్, లు, విహెచ్ లు సమావేశంలో పాల్గొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం, ప్రోత్సహించడం గురించి ప్రస్తావించారు.కామవరపుకోట,టీ .నర్సాపురం మండలాల్లో వున్న 6 గురు ఉత్తమ రైతులను సన్మానించడం జరిగింది.

# టిడిపి సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండలంలోని కుందులూరు, ములకనపల్లి పంచాయతీ లలో గల మూడు బూత్ లలో యూనిట్ ఇంచార్జ్ బీరక సూర్య ప్రకాష్ రావు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కార్డులను కార్యకర్తలకు బుధవారం అందించారు. తెలుగుదేశం పార్టీ అసలైన కార్యకర్తలకు గుర్తింపు ఈ సభ్యత్వాన్ని టీడీపీ బీరక సూర్య ప్రకాష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ తెల్లం అప్పారావు, మడకం సత్యం, శీలం నారాయణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జమాల్ ఖాన్ ని సత్కరించిన బీసీ కాలనీ వాసులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



విలీన నాలుగు మండలాల ఆశాజ్యోతి మీరు పేదల పాలిట పెన్నిధి ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ మక్కా మసీదు వెళ్లి వచ్చిన సందర్భంగా, వీఆర్పురం మండలం బీసీ కాలనీవాసులు, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు తదితరులు, చింతూరు మండలం నిమ్మలగూడెం గ్రామం వద్ద నున్న ఆయుర్వేద వైద్యశాల వద్ద ఆయనను కలిసి దుశాల్వాతో సత్కరించి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆపదలో అభాగ్యులను ఆదుకునే జమాల్ ఖాన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు ముత్యాల రామారావు, సయ్యద్ సర్ఫ్రైజ్ అలీ, బింగి విష్ణుమూర్తి మాదిగ, మోదుగు వెంకన్నబాబు మాదిగ, గడ్డం సుధాకర్, ములకలపల్లి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన జన సైనికులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం



వడ్డిగూడెం గ్రామ జనసైనికుడు కోట్ల సాయిబాబు వాళ్ళ తండ్రి కోట్ల వెంకన్న అనారోగ్యం కారణంగా మృతి చెందడం జరిగింది. జనసేన పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో జనసైనికుని కుటుంబానికి బుధవారం జనసేన పార్టీ తరఫున ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీలా రాణి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, మండల నాయకులు ములకాల కిషోర్ కుమార్, కోట్ల విజయ రామరాజు, పెదపెట్ల పవన్ కళ్యాణ్, పెట్ట నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి జిల్లా ఏర్పాటు చేయాలి.ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు సరియం రామ్మోహన్ డిమాండ్.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.

ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రాంతాన్ని ప్రత్యేకమైన జిల్లా ఏర్పాటు చేయాలని , పోలవరం , బుట్టాయిగూడెం, రంపచోడవరం, చింతూరు, కుక్కునూరు డివిజన్లను కలుపుకొని ప్రత్యేకమైన ఆదివాసి జిల్లా ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాలు, ఆదివాసి సంఘాలు తరపున ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రామ్మోహన్ డిమాండ్ చేశారు. స్థానిక పత్రికలకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో భారత స్వాతంత్ర ఉద్యమము నుండి నేటి వరకు ఏజెన్సీ గిరిజన ప్రాంతం తరతరాలుగా వెనుకబడి వివక్షతకు నిర్లక్ష్యానికి గురవుతుందని, అలాంటి వెనుకబడిన ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం వల్ల ఆదివాసి ప్రాంతం అభివృద్ధి కావడానికి దోహదపడుతుందని రామ్మోహన్ అన్నారు గతంలో జిల్లాల పునర్విభజన సమయంలో 13 జిల్లాలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 26 జిల్లాలు చేశారని అన్నారు. ఏలూరు జిల్లాలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాన్ని, రంపచోడవరం డివిజన్ పరిధిలో ఉన్న ఏజెన్సీ



ప్రాంతాన్ని, చింతూరు పరిధిలో ఉన్న ఏజెన్సీ మండలాలను, కుక్కునూరు వేలేరుపాడు మండలాలు, బూర్గంపాడు ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్లో కలిపిన ప్రాంతాన్ని మొత్తంగా ఆదివాసి జిల్ల గా ప్రకటించాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులు పోలవరం వస్తున్న సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఆదివాసి గిరిజన ప్రజలు తరతరాలగా ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా వెనకబడి జీవిస్తున్నారన్నారు. ఆదివాసులకు ప్రత్యేకమైన చట్టాలు, హక్కులు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో ఉన్న భూములు ఇప్పటికీ అన్యాక్రాంతం అవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో కొనుగోలు,అమ్మకాలు నిషేధించబడి,వన్ ఆఫ్ సెవెంటీ చట్టం ఉన్నప్పటికీ నేటికీ క్రయవిక్ర యాలు జరుగుతూనే ఉన్నాయని రామ్మోహన్ తెలిపారు.ఏజెన్సీ ప్రాంతంలో విద్య ,వైద్యం ,వ్యవసాయం అభివృద్ధి కావాలంటే ప్రత్యేకమైన జిల్లా ఏర్పాటు అవసరమని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నప్పటికీ, పోలవరం గ్రామం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును కలిగి ఉంటుందని అన్నారు. ఈ ప్రాంతంలో గోదావరి ఇరువైపుల నుండి విశాలమైన అటవీ భూములు కొండలు అలాగే సారవంతమైన పంట భూములు కలిగి ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంతంలో ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం కోసం అనేక సంపదలు కలిగి ఉన్నాయని, అన్ని రంగాలు అభివృద్ధి అయితే రెవిన్యూ సమృద్ధిగా పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు .ఇలాంటి ప్రాంతాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించి ప్రత్యేకమైన జిల్లాగా ఏర్పాటు చేసి ప్రజల అభివృద్ధి కోసం, ప్రాంత అభివృద్ధి కోసం భవిష్యత్తు తరాలకు అభివృద్ధికి దోహదపడే విధంగా జిల్లాకు నామకరణం చేసి, పునర్విభజన చేసి, ఆదివాసి జిల్లాగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు రామ్మోహన్ అన్నారు .

# సిపిఎం ప్రజా చైతన్య యాత్ర ముగింపు- ఐటీడిఏ వద్ద దర్నా...

ప్రజాభూమి,బుట్టాయగూడెం.

పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో భూ వివాదాలు పరిష్కారం చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ముగింపు సందర్భంగా బుధవారం కోట రామచంద్రపురం ఐటిడిఎ వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తెల్లం రామకృష్ణ అధ్యక్షతన దర్నా నిర్వహించారు. ఈ దర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనులకు చెందాల్సిన వేల ఎకరాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని అన్నారు. గిరిజనులు భూ సమస్యలు పరిష్కారం చేయాలనీ వినతులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు చేశారు. భూ సమస్యలు పరిష్కారం చేయాల్సిన రెవిన్యూ అధికారులు గిరిజనేతరులకు అనుకూలంగా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. గిరిజనేతరులు అనుభవిస్తున్నారని అన్నారు. ఏజెన్సీ చట్టాల అనుగుణంగా గిరిజనులకు ఆ భూములపై హక్కు పట్టాలు ఇవ్వాలన్నారు. పోడు భూములను సాగు చేస్తున్న గిరిజన పేదలకు అటవీ హక్కు చట్ట ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టాలను అమలు చేయమంటే అటవీ అధికారులు గిరిజనులపై దాడులు చేయడం హేయ మైన చర్యని అన్నారు. దాడులు చేసిన అటవీ అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బాధితులకు అండగా ఆందోళన చెప్పడతామని అన్నారు. గిరిజన చట్టాలను అమలు చేయాల్సిన ప్రజా ప్రతినిధులు




ఎమ్మెల్యే గిరిజనేతరులకు అండగా సంఘాలు, కేసులు పెట్టాలని సూచించడం సబబు కాదన్నారు. గిరిజన చాట్టాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు విఘాతం కలిగిస్తే ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని అయన హెచ్చరించారు అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంకు త్యాగం చేసిన నిర్వాసితులకు పూర్తి పరిహారం,పునరావాసం కల్పించాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణంపట్ల ఉన్న శ్రద్ధ నిర్వాసితులకు పరిహారం, పునరావాసం కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఆమె విమర్శించారు. నిర్వాసితుల పునరావాసకాలనీలో కనీస సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆమె ఆరోపణలు చేశారు.అన్ని కొండ కాలువలు, వాగులపై కల్వర్టు వంతెన నిర్మించాలని అన్నారు. పట్టేన్న పాలెం, జల్లేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పార్టీ బుట్టాయగూడెంమండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్, జీలుగుమిల్లి మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, జిల్లా కమిటీ సభ్యులు ఎ ఫ్రాన్సిస్, రైతు కూలి సంఘం నాయకులు సోమరాజు లు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో గిరిజన విద్యా వైద్యంపై కూటమి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్న సరుకులు నాణ్యత ఉండటం లేదన్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు స్పందించడం లేదని అన్నారు. గిరిజన ఉప సంచాలకులు (డి డి )పోస్ట్ ఖాళీగా ఉందని ఐటీడీఎ పలు శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. బుట్టాయగూడెం అల్లికాలువ మల్టీ స్పెషా లిటి, పోలవరం 30పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి వైద్యం అందుబాటులో తీసుకోని రావాలని అన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు జి ఓ నెం 3 కు చట్టభద్రత కల్పించి స్థానిక గిరిజనులకే ఉద్యోగం కల్పించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే మెగా డి ఎస్ సి తో కాకుండా ఏజెన్సీ స్పెషల్ డి ఎస్ సి ని ప్రకటించాలని అన్నారు డ్రైన్లు,ఇళ్ల స్థలాలు మంచినీరు,స్మశాన వాటిక స్థలం చూపాలని పలు సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏ ఓ రామారావు కు నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలోజు నాగేశ్వరావు, బొరగం భూ చంద్రరావు, చుంద్రు బుల్లెమ్మ,తామ బాలరాజు,ఎస్ సాయి కృష్ణ, వెట్టి వీరయ్య, టి శాంతి, ఎం పోశమ్మ,పి రాజు, కె శ్రీను, ఎం చలపతి , టి వెంకటలక్ష్మి, పి శేకర్, గంగులు తదితరులు పాల్గొన్నారు...

# సొంత భూమి కలిగిన రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలి.

## మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం

మండలంలో సొంత భూమి కలిగిన ప్రతి రైతు విశేష సంఖ్య నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు సూచించారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సంబంధించి పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి శ్రీ డి ముత్యాలరావు ఆధ్వర్యంలో అలివేరు మరియు కోట నాగవరం గ్రామ పంచాయతీలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం జరుగుతుందని, సొంత భూమి కలిగిన ప్రతి రైతు కూడా ఈ విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు వ్యవసాయ సాగులో ఉపయోగపడే విధంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు,




కల్టివేటర్లు, డబల్ డిస్కు , పవర్ టిల్లర్లు, పవర్ విడర్లు, మొదలగు యంత్ర పరికరాలను 50 శాతం రాయితీ మీద అందిస్తున్నట్లు, కావలసిన రైతులు తప్పనిసరిగా వారి పేరు మీద ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ నమోదయి ఉండాలని మరియు భూమి వారి పేరు మీద ఉండాలని మండలంలో నివాసితులై ఉండాలని తెలిపారు. కావలసిన రైతులు ఆయా రైతు సేవ కేంద్రాల వద్ద వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించి తగిన సలహాలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జల వనరుల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారి, పశువర్ధక శాఖ సహాయకులు, సేంద్రీయ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతు సోదరులు హాజరైనారు.

# ఐటీడీఏ ను ముట్టడించిన ఎర్రదండు-కథం తొక్కిన సిపిఎం

## ఐటీడీఏ పిఓ వచ్చేవరకు లేచేది లేదని కూర్చున్న ప్రజలు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం చింతూరు ఐటీడీఏను ఎర్రదండు ముట్టడించారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కరించాలని, ప్రజా సమస్యల పరిష్కరం కోసం భారీ ప్రదర్శన-ధర్నాను చేపట్టారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని, పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, గ్రామాల్లోని రహదారులు, మంచినీళ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలని తునికాకు టెండర్లు తక్షణమే నిర్వహించి ప్రూనింగ్ పనులు చేపట్టాలని, పెండింగ్ తునికాకు బోనస్ చెల్లించాలని తదితర సమస్యల



పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిపిఎం ముఖ్య నాయకులు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ కు అందించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నా పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన్న. కిరణ్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం. రాజులు, పల్లపు వెంకట్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాయం. సీతారామయ్య, పులి.సంతోష్, సోయం. చినబాబు, సీసం.సురేష్, బాబు. బొర్రయ్య, ఎర్రంశెట్టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిలో విజయవంతంగా ముగిసిన వర్క్ షాప్

ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి.మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు ఇసిఇ విద్యార్థుల అసోసియేషన్, బ్రెయినోవిజన్ సౌజన్యంతో ఎడ్జ్ఎఐ మరియు ఐఒటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ఇంటెలిజెన్స్ మూడు రోజుల వర్క్ షాప్ విజయవంతంగా ముగిసిందని కళాశాల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. బ్రెయినోవిజన్ నుంచి విచ్చేసిన రిసోర్స్ పర్సన్ వి సాయిపవన్, చివరి రోజు భాగంగా ఎడ్జ్-టు-క్లౌడ్ ఇంటిగ్రేషన్ అప్లికేషన్ డెవలప్మెంట్,ప్రోటోకాల్లు,వెబ్ సాకెట్లు,నిజ సమయంలో ఆరోగ్య సంరక్షణ,వ్యవసాయం, పరిశ్రమలలో వినియోగ ఉదాహరణలు,ఎడ్జ్ ఎఐ కోసం భద్రతా పద్ధతులు,పూర్తి ఎడ్జ్ ఎఐ పైప్లైన్ను నిర్మించడం మొదలగు అంశాలపై హాండ్స్-ఆన్ సెషన్ 192 మంది ఇసిఇ విద్యార్థులకు నిర్వహించారు.ఈ



కార్యక్రమానికి ఫాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఉప-కోఆర్డినేటర్ పి రవిశంకర్,విద్యార్థి కోఆర్డినేటర్ పి సురేష్ వ్యవహరించారని ఇసిఇ విభాగాధిపతి వి ప్రశాంత్ తెలిపారు.మేనేజ్మెంట్ డైరెక్టర్ ఎంవి హరనాధ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డైరెక్టర్ అకడెమిక్స్ డాక్టర్ కె సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి నరేష్ కార్యక్రమానికి విచ్చేశారు.

ప్రజాభూమి



## ప్రభుత్వ కళాశాల విద్యార్థినీలకి మలబార్ గోల్డ్ సంస్థ ఆర్థిక సాయం

ప్రజా భూమి కిర్లంపూడి




ప్రభుత్వ కళాశాల మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ చారిటబుల్ ట్రస్ట్ వారు గత 2017వ సంవత్సరం నుండి ప్రతిష్టాత్మకంగా ఇస్తున్న నగదు పారితోషికం కిర్లంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్లో మంచి మార్కులుతో ఉత్తీర్ణులైన కె. మహేశ్వరి,బి.గంగోత్రి,ఎస్. మౌనిక,ఎం.వైష్ణవిల ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ. 40 వేలు అందచేసినట్లు ప్రిన్సిపాల్ కాంచనమాల తెలియచేసారు.పేద విద్యార్థుల ఉన్నత చదువుల నిమిత్తం మలబార్ సంస్థ అందిస్తున్న ఈ పారితోషికాలు కేవలం ప్రభుత్వ కళాశాలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన వారికి అందజేస్తారని ప్రిన్సిపాల్ కాంచనమాల తెలిపారు.

## నవోదయకి ఎంపికైన తుమ్మల ఐశ్వర్య,నరవ గాయత్రి

### అభినందించిన శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు

ప్రజా భూమి ప్రత్తిపాడు,



కాకినాడ జిల్లా పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయలో మొదటి విడతలో 6వ తరగతి ప్రవేశానికి తుమ్మల ఐశ్వర్య 9 వ తరగతి ప్రవేశానికి నరవ గాయత్రి ఎంపికైనట్లు ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి శ్రీ భారతి విద్యా సంస్థల కోచింగ్ సెంటర్ కరెస్పాండెంట్ సుంకర వీరబాబు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా సుంకర వీరబాబు అహర్నిశలు కష్టపడి నవోదయ సీట్లు సాధించిన తుమ్మల ఐశ్వర్యని,నరవ గాయత్రిని పుష్పగుచ్చం అందచేసి అభినందించారు.శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలుగుతూ తల్లితండ్రులకు మంచి పేరు తీసికొని రావాలని భవిష్యత్తులో కూడా మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.అలాగే 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు పలువురు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులకు చెక్కులు అందజేత



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న పెళ్ళికానుక 20 వేల రూపాయలు చెక్కులను కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామానికి చెందిన ఒక జంట, గోకవరం గ్రామానికి చెందిన ఒక జంటకు, గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన ఒక జంటకు మొత్తం మూడు కొత్త జంటలకు 60,000 రూపాయల చెక్కులను అందజేసిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

## జగ్గంపేట యుటిఎఫ్ హెూమ్ లో ఉపాధ్యాయుల సంస్మరణ దినోత్సవం

ప్రజా భూమి జగ్గంపేట



ఈ రోజు యుటిఎఫ్ హెూమ్ జగ్గంపేట నందు ఇటీవల మరణించిన చవళం చంటబ్బాయి దొర మాష్టారు మరియు వలల చిన్నబ్బాయి మాష్టారుల సంస్మరణ సభ కార్యక్రమంలో ఇరు కుటుంబాలకు గోదావరి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం ద్వారా ఇరు కుటుంబాలకు ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయల చొప్పున చెక్కుని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి :చక్రవర్తి గారు, యూటీఎఫ్ కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు: ఎం వి సాయిరాం యూటీఎఫ్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి: నగేష్ జిల్లా కార్యదర్శి: పి వి వి గోదావరి యుటిఎఫ్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి :గోవిందరాజులు గారు ,గోదావరి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు: ఐ పి ఆర్ , గోదావరి యుటిఎఫ్ సంక్షేమ సంఘం కోశాధికారి: త్రిమూర్తులు యూటీఎఫ్ ఏ ఎస్ ఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి: కృష్ణ , ప్రసాద్ బాబు ఏలేశ్వరం మండల విద్యాశాఖ అధికారి: అబ్బాయి యూటీఎఫ్ జగ్గంపేట మండల శాఖ, ఉపాధ్యాయులు మరియు ఇరు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు

## అన్నవరం రత్నగిరి కొండపై అన్నమయ్య 522 వ వర్ధంతి సందర్బంగా పలు కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో అన్నమయ్య 522 వ వర్ధంతి సందర్భంగా కాకినాడ జిల్లా భజన బృందాల వారిచే భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నవరం దేవస్థానం ఈవోకి తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుచున్న అఖండ హరినామ స్మరణ వలె శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో 365 రోజులు అఖండ అరునామమస్మరణ జరగాలని కోరుతూ వినతిపత్రం అందచేసారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అన్నమయ్య కళాక్షేత్ర సమన్వయకర్త సానా నూకరాజు నాయుడు,శ్రీ స్వామి నిర్భయానంద స్వామి,లలితా పీఠాధిపతి,శ్రీ విజ్ఞాన భారతి పీఠాధిపతి యాడ్ ప్రభాకర్ రావు, పైల అప్పలనాయుడుదాసరి సూర్యనారాయణ, సిద్ధ పెద్ది రాజు,రామకోటి సుబ్బారావు, కడారి శ్రీనివాసరావు,సానా తాత,కప్పల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన కోలా శ్రీనివాస్ పై చర్య తీసుకోవాలి...

**నమ్మించి మోసం చేసి శారీరకంగా అనుభవించి ఒక బిడ్డకు తల్లి ఐయ్యి ఉన్న నన్ను మోసం చేసిన శ్రీనివాసులు అరెస్టు చేయాలి.. తనకు న్యాయం చేయాలని ఒక మహిళ విజ్ఞప్తి...**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసి 8 సంవత్సరాలు ఏలేశ్వరం మండలం యర్రవరం లో ఒక ఇల్లు అద్దె కి తీసుకొని కాపురం చేసి తన అక్క పెళ్లి అయిన అనంతరం వెంటనే తనను అందరిలో అధికారకంగా వివాహం చేసుకుంటానని నమ్మబాలికిన ఏలేశ్వరం గ్రామానికి చెందిన కోన శ్రీనివాస్ ని అతని తల్లి లక్ష్మిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2 వ తేదిన సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా మహిళా సంఘము ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు, మహిళా నాయకురాలు గండేటి నాగమణి సహాయం తో తాను ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టు తున్నట్లుకోన శ్రీనివాస్ తో మోస పోయిన మహిళ మీడియాకు బుధవారం తెలిపారు. కిర్లంపూడి మండలం సోమవారం గ్రామానికి చెందిన సిల్లా రాంబాబు పెద్ద కుమార్తె కి గతంలో ఏలేశ్వరం గ్రామానికి చెందిన వ్యక్తి తో వివాహం జరిగింది. వారి ఇరువురు మధ్య పిల్లలు పుట్టిన తర్వాత తగాదాల జరిగాయి. వీటి కారణంగా వారు విడిపోవడం జరిగింది. ఆ తర్వాత ఏలేశ్వరం గ్రామంలో ఉన్న కోన శ్రీనివాస్ తో పరిచయం ఏర్పరచుకున్న శ్రీనివాస్ గత ఎనిమిది సంవత్సరాల నుండి పెళ్లి చేసుకుంటానని శారీరకంగా వాడుకుంటూ ఎర్రవరం గ్రామంలో ఇల్లు తీసి కాపురం పెట్టడం జరిగిందన్నారు . అయితే కోనా శ్రీనివాస్ వాళ్ళ తల్లి గారైన లక్ష్మి ఒక షరతు పెట్టారు. మా అక్క పెళ్లి నిమిత్తం నీ దగ్గర ఉన్న 5 లక్షల రూపాయలు తీసుకుని పెళ్లయిన 15 రోజుల్లో మీ ఇద్దరు కు వివాహం చేస్తానని అత్తగారైన లక్ష్మీ వివాహం చేసుకోబోయే కోన శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఆ హామీని అంగీకరించిన ఆమె ఒప్పుకుని తన దగ్గర ఉన్న ఐదు లక్షల రూపాయలు వారికి కట్నంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తర్వాత ఆమె ఏలేశ్వరంలో ఎర్రవరం హెూల్సేల్ కిరాణా షాప్
టీ టైం షాప్ లో పనిచేసిన జీతం తాలూకు ఏటీఎం కార్డు అన్నీ కూడా తన ప్రియుడు కోన శ్రీనివాస్ మెయింటింగ్ చేసే వాడని తర్వాత ఆమెకు తనకి పుట్టిన బిడ్డ కి అమ్మ ఒడి డబ్బులు 3 సార్లు పడ్డయని మొత్తం 45 వేల రూపాయలు నేను చీటీ వేసుకున్న డబ్బులు ఒక లక్ష 50 వేల రూపాయిలు అయితే ఆ డబ్బు సోమవారం పోస్టల్ ఆఫీస్ నందు డిపాజిట్ చేసి గార్డెన్ గా కోన శ్రీనివాస్ ఉండి దాని తాలూకు
బుక్స్ అన్నీ కూడాఅతని దగ్గరే పెట్టుకుని పోస్ట్ ఆఫీస్ కి వెళ్లి ఆ డబ్బు తీసుకోవడం ప్రయత్నించాడని ఆమె ఆరోపించారు. అలాగే ఆమె దగ్గర ఉన్న నాలుగు కాసున్నర బంగారం వెండి పట్టీలు కుంకుమ, భరణి. తీసుకున్నాడని కోసిరెడ్డి గణేశ్వర రావు మీడియా కి తెలిపారు. ఆ తర్వాత వాళ్ళ అక్క వివాహం అయిన తర్వాత వివాహ సమయంలో నన్ను ఫోటోలలో, పడకుండా చేసాడని, ఆమె చివరికి నమ్మి ఉన్నది తర్వాత వివాహం సంగతి ఎప్పుడు పెడతారు అని ఆమె శ్రీనివాస్ ని అతని తల్లి ని అడగగా నీకు మాకు ఎటువంటి సంబంధం లేదు కావాలంటే 2 లక్షల రూపాయలు. ఇస్తా తీసుకుని పో అంటూ కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లో పెద్దల సమక్షంలో తీర్పు చెప్పారని ఆరోపించారు . ఈ సంఘటన జరిగిన రాత్రి సమయంలో తన దగ్గర కి శ్రీనివాస్ వచ్చి పెట్రోల్ పోసి తనని తగల పెట్టుటానికి ప్రయత్నం చేసాడని ఆ మహిళ ఆరోపించారు. ఈ సంఘటన తాము ఎర్రవరం లో కోన శ్రీనివాస్ అద్దెకి తీసుకొన్నా ఇంటి వద్ద జరిగినట్లు ఆమె తెలిపారు. తనని మోసం చేసి వివాహం కి ఒప్పుకోక పోయినా తర్వాత తాను కాకినాడ జిల్లా ఎస్పీ కి లిఖిత పూర్వకం గా తెలియ చేశానన్నారు . ఆ తర్వాత ఏలేశ్వరం పోలీసు వారిని ఆశ్రయించడం జరిగిందన్నారు. కానీ
నాకు ఇంతవరకు తనకి న్యాయం జరగలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. మార్చి 24 తేదీన ఈ సమస్య మీద ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టడానికి తేదీని ఖరారు చేసి అధికారులకు చెప్పడం జరిగింది. అయితే పోలీసు వారు నాలుగు రోజులు టైం అడిగినందున ప్రస్తుతం ఆగి ఉన్నానని, కానీ ఈ వారం రోజులు తర్వాత వచ్చే నెల ఏప్రిల్ 2 వ తేది న ఉదయం 10 గంటలకు ఏలేశ్వరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చెప్పట్టుటని ఆమె చెప్పారు. ఆమెకు మద్దతుగా ఉంటామని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు మీడియా ముఖంగా. తెలియ పరిచ్చారు

## పిఠాపురం నియోజకవర్గంలో టిడిపి, జనసేన నేతల మధ్య ఘర్షణ

**చెందుర్తిలో గ్రామంలో ఆర్వో వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవం లో గొడవ**
**-జనసేన ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌ను -అడ్డుకున్న టిడిపినేతలు**
**-మాజీ ఎమ్మెల్యే వర్మను -పిలవకపోవడంపై ఆగ్రహం**
**-ఇరు పార్టీల కార్యకర్తల మధ్య -వాగ్వాదం, తోపులాట**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చందుర్తి గ్రామంలో ఆర్వో ప్లాంట్ ఓపెనింగ్ కి జనసేన ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు పిలిచిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ వర్మని ఎందుకు పిలవలేదని చెందుర్తి గ్రామ ప్రజలు జనసేన నాయకులు అడ్డుకున్న టిడిపి నాయకులు జనసేన ఇన్చార్జ్ శ్రీనివాస్ ఉండగానే కార్యకర్తలు వాగ్దానం తోపులాట జరిగింది ఈ ఘర్షణ తీవ్ర ఉద్రత నడుమ రిబ్బన్ కటింగ్ అనంతరం మధ్యలోనే కార్యక్రమంలో జరిగిన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్. 25 సంవత్సరాల నుంచి పిఠాపురం నియోజకవర్గంలో కంచుకోటగా కాపాడుకుంటూ వస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలని కార్యకర్త కుటుంబాలని అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ టికెట్ ఇవ్వకుండా అధినాయకుడు పవన్ కళ్యాణ్ కి ఇవ్వాలని చెప్పడంతో టికెట్టు త్యాగం చేసిన వర్మ, పవన్ కళ్యాణ్ ని అత్యంత మెజార్టీతో నెగ్గించారు, నియోజకవర్గం లో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఎమ్మెల్సీ టికెట్ ఇస్తానని ఆశ చూపి లాస్ట్ మూమెంట్లో ఎమ్మెల్సీ ఇవ్వకపోగా అది స్థానం పవన్ కళ్యాణ్ అవమానం పరిచారని పిఠాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం. చేశారు.మధ్యకాలంలో పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలోజనసేన పార్టీ 12వ ఆవిర్భవ సభలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మను ఉద్దేశి పవన్ కళ్యాణ్ ని పిఠాపురం నియోజకవర్గంలో నేనేనెగ్గించానని చెప్పుకోవడం నీకర్మ అని నాగబాబు అనడంతో అప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం తమ్ముళ్లు వర్మ జోలికి ఎవరు వచ్చినా ఊరుకుండేది లేదు. పిఠాపురం గడ్డ వర్మ అడ్డఅని తెలుగు తమ్ముళ్లు వాపోయారు. పిఠాపురం నియోజకవర్గంలో సోషల్ మీడియాలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చేసిన త్యాగాలు చక్రాలు కొడుతున్నాయి అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గంలో రాజు నేనే మంత్రి నేనే నా బలం బలహీనత అంతా నా నియోజకవర్గ ప్రజలే అని వర్మ అనుచరులు సోషల్ మీడియాలో చల్ చల్ చేస్తున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ని చూసి పవన్ కళ్యాణ్ కు ఓట్లు వేసి నెగ్గించామని తప్ప పిఠాపురంలో పవన్ కళ్యాణ్ మోహం చూసి ఓట్లు వేయలేదు అని తెలుగు తమ్ముళ్లు ఆవేదం వ్యక్తం చేశారు.

## గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుద్ధ కార్మికుల ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు నాయకులు కే ,చిన్నా నందీశ్వరరావు, మాట్లాడుతూ శానిటేషన్ కార్మికులకు పని చేసేందుకు సామాన్లు అందజేయాలని గత కమిషనర్ గారికి కూడా ఇవ్వడం జరిగింది అలాగే సబ్బులు బ్లౌజులు నూనె యూనిఫామ్ చీపుర్లుఇవి కూడా వీరికి అందించాలి అలాగే ఇనుప చక్రాల బళ్ళు మరమ్మత్తులు కారణంగా వీళ్ళలో నేట్టలేని పరిస్థితి ఉన్నది అలాగే జనాభా ప్రాతిపదికన సిబ్బందిని పెంచాలని అధికారుల నుంచిపని ఒత్తిడి విపరీతంగా ఉన్నదని కంటి పరీక్ష మస్తరు విధానం రద్దు చేసి పాత యధావిధిగా పుస్తకములు మస్తర్ విధానం కొనసాగించాలని నాలుగేళ్ల క్రితం బంగారు రాము అనే కార్మికుడు చనిపోవడం జరిగింది అతనికి గత ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు వచ్చింది మీకు అని అప్పటి అధికారులు చెప్పడం దానికి సంబంధించిన పత్రాలు కూడా తీసుకోవడం జరిగింది నేటికీ కూడా ఆ చనిపోయిన కార్మికుడికి ఆ డబ్బులు అనేది రాలేదు, కోవిడ్ కాలంలో పనిచేస్తున్న 8 మందికి అప్పటి పనిచేసిన జీతాలు కూడా నేటికీ కూడా చెల్లించలేదు అది వెంటనే విడుదల చేయాలని ఒక వారం క్రిందట నీలాపు బొడ్డయ్య అనే పర్మినెంట్ కార్మికుడు చనిపోయాడు ఈ కార్మికుడు కుటుంబంలో బంధువులకి అతనికి రావలసిన ప్రభుత్వం నుంచి రాయితీలు అవి కల్పించాలని మేం మాకు పని పురమాయించేందుకు మేస్త్రూర్లు అవసరం లేదు సెక్రటరీలు ఉన్నారు కావున మేస్త్రిలను కూడా వర్క్ లోకి దింపాలని ఆప్కాసు ముందు ఎవరైతే వర్కర్లుగా నియమితులయ్యారో వారిని వెంటనే శానిటేషన్ వర్కర్ లోకి ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లు కొరకు ధర్నా నిర్వహించి అనంతరం నగర పంచాయతీ మేనేజర్ వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వర్కర్స్ వారు ,ఎన్ ఏసమ్మ ,సిహెచ్ ,వి రమణ, రామారావు, రాజు, రాజమోహన్ లోవరాజు సత్యవతి దివ్యవాణి సింహాచలం, పైడిరాజు, చిన్ని, బి, లో, కుమారి వెంకటేశు ,తదితరులు పాల్గొన్నారు,.

## వ్యవసాయ అనుబంధ శాఖలతో కిర్లంపూడి మండల స్థాయి సమన్వయ సమావేశం

ప్రజా భూమి కిర్లంపూడి,



ప్రకృతి వ్యవసాయం ఏపీసీఎన్ఎఫ్ కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో కిర్లంపూడి మండలంలో మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో ఖరీఫ్ 2025 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు చర్చించుకుంటూ ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమం గురించి మండల వ్యవసాయ అధికారిణి అమృత మాట్లాడుతూ రైతులందరూ రసాయన ఎరువులు పురుగుమందులకు బదులుగా గో ఆధారిత ఎరువులు బీజామృతం,జీవామృతం, పంచగవ్య,వృక్ష సంబంధిత కషాయాలు,నీమాస్త్రం,అగ్ని అస్త్రం ఉపయోగించాలని రైతులందరూ పీఎండీస్ విధానాన్ని పాటించాలని తెలియజేశారు.ఎన్ఎఫ్ఏ నాయుడు ప్రకృతి వ్యవసాయంలో పత్రిక సూత్రాలను వివరించారు.365 రోజులు భూమిని పంటతో కప్పి ఉంచాలి.పంట వైవిధ్యత,పంట అవశేషాలతో భూమిని కప్పి ఉంచాలి.తేలికపాటి దమ్ములు దమ్ము లేని సాగు,రైతులు సొంత విత్తనాలు వాడాలి, దేశవాళీ విత్తనాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పశువులను వ్యవసాయంలో అనుసంధానం చేయాలి.జీవ ఉత్ప్రేరకాలను ఉపయోగించి నేలలోని సూక్ష్మజీవులు ప్రేరేపించుట,మేలైన వ్యవసాయ పద్ధతులు మరియు కషాయాలు ద్వారా చీడపీడల యాజమాన్యం
వంటి అనేక అంశాలపై అనేక అంశాలపై చర్చించడం జరిగింది.ఎంటి రామలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ను వివరించారు.ఏపీఎం వేదకుమారి మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ 365 రోజులు కిచెన్ గార్డెన్ విధానాన్ని పాటించాలని సూచించారు.యూనిట్ ఇంచార్జ్ లు శేషుబాబు,బచ్చల శ్రీను,మోడల్ మేకర్ గంగ బాబు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంలో ఛాంపియన్ ఫార్మర్స్ కు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వివిధ సమన్వయ శాఖల సిబ్బందితో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025 కన్వర్జెన్సీ మీటింగ్ నిర్వహించారు.

## ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలిక్కిన భార్యాభర్తలను వెంటనే అరెస్టు చేయాలి. తామిచ్చిన నాలుగు లక్షల 50 వేలు తిరిగి ఇవ్వాలి. జిల్లా ఉన్నతాధికారులూ మాకు న్యాయం చేయండి మహా ప్రభులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు



ప్రత్తిపాడులో బొడ్డు రమేష్ అనే నిరుద్యోగి వద్ద ఉద్యోగం ఇప్పిస్తామని కిలాడి భార్య భర్తలు మోసం చేశారని మీడియా ముందు బుధవారం ఆవేదన వ్యక్తం చేసారు.ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామానికి చెందిన భార్య భర్తలు గొంపా రామకృష్ణదుర్గా ప్రవీణ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మ పలికి రూ 4 లక్షల 50 వేల రూపాయలు తీసుకొన్నారని తెలిపారు. గత రెండు సంవత్సరాలు నుండి ఉద్యోగం వేయించ కుండా కాలయాపన చేస్తూ వచ్చారని దీనితో తాము మోసయమని అనుమానించి ఈ విషయాన్ని గ్రామ పెద్దల్లో పంచాయితీ పెట్టినా తమను పట్టించు కోవడం లేదని నిరుద్యోగి కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు.కాకినాడ జిల్లా కలెక్టరు జిల్లా ఎస్పీ లకువిన్నవించు కొన్నా మన్నారు.తమకు న్యాయం చేయాలనిబాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వమే బాధ్యత వహించాలి -బిఎస్‌పి డిమాండ్



ప్రజాభూమి అమలాపురం

పాస్టర్ ప్రవీణ్ మృతి పై ప్రభుత్వం బాధ్యత వహించాలని వెంటనే కేసు నమోదు చేసి ధర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అమలాపురం బి ఎస్ పి ఇంచార్జ్ పొలమూరు మోహన్ బాబు డిమాండ్ చేశారు. కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రైస్తవుల పైన, దళితుల పైన, మైనారిటీల పైన దాడులు జరుగుతున్నాయని, ఈ ఘటనలకు దాడులకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సి ఎం సనాతన ధర్మం అంటు ప్రజలను రెచ్చగొట్టే విధానాలే కారణ మని పాస్టర్ ప్రవీణ్ మృతి కి నైతికబాధ్యత వహిస్తూ తన పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఆంధ్రప్రదేశ్లో ఒక మత ప్రబోధకుడుని హత్య చేయడం చాలా హేయమైన చర్య అని ఇది ప్రజాస్వామ్యానికి సౌభ్రతత్వానికి సమానత్వానికి, భారత రాజ్యాంగానికి చాలా విరుద్ధమైన పని అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన పాస్టర్ ప్రవీణ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ దోషులు ఎంతటి వారినైనా సరే కఠినంగా శిక్షించాలని మోహన్ బాబు డిమాండ్ చేసారు.

## శ్రీచైతన్య స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.



ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురంలో గల శ్రీచైతన్య స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ కె.రాము మాట్లాడుతూ యూ.కే.జీ. నుండి 1స్ట్ క్లాస్ వస్తున్న విద్యార్థులకు తోపాటు 5 వి తరగతి పూర్తిచేసుకుని 6 వతగతిలోకి వస్తున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు ఆయాతరగతుల పట్ల అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యూ.కే.జీ ,ఐదవ తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్లు ,ప్రశంసా పత్రాలు ఈసంధర్భంగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ చైతన్య మండపేట రీజినల్ ఇంచార్జ్ ఎం .లక్ష్మీ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులుచే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రాడ్యుషన్ దుస్తుల్లో చూసి సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర అభివృద్ధికి గణిత పరిశోధనలే ప్రధానం

### వ్యవస్థాపక అధ్యాపకులు సత్యనారాయణ.



ప్రజాభూమి, రామచంద్రపురం.

గణిత శాస్త్ర అభివృద్ధికి గణిత పరిశోధనలే ప్రధానమని గణిత సేవా సంస్థ రామానుజన్ గణిత అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె వి వి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారంస్థానిక గణిత శాస్త్ర గ్రంథాలయం నకు ఫీల్డ్ టూర్ గా కాకినాడ పి.ఆర్ కాలేజీ డిగ్రీ విద్యార్థులు 110 మంది తోపాటు ఆరుగురు మ్యాథమెటిక్స్ లెక్చరర్స్ సందర్శించారు. ఆ సందర్భంగా జరిగిన గణిత కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ కె వి వి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు గణితశాస్త్రాన్ని ప్రాథమిక స్థాయి నుండే పరిశోధనలు చేయాలని ఎప్పుడో యూనివర్సిటీకి వెళ్లి పరిశోధనలు చేస్తామనే రోజులు కావని పేర్కొన్నారు.ఎన్నో అంశాలని సోదాహరణంగా 0 నుండి 9 వరకు డిజిట్స్ తీసుకుని విద్యార్థులకు వివరించారు. ఈరోజు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేస్తున్న కంప్యూటర్స్ రంగంలో రాణించాలంటే గణిత తర్కం, గణిత ఆలోచనలు కలిగి ఉండాలన్నారు .ఈ కార్యక్రమంలో పీఆర్ కాలేజీ గణిత శాస్త్ర విభాగం డాక్టర్. కె. జయదేవ్ (హెచ్ ఓ డి), జి. శ్యాం ప్రసాద్ రెడ్డి, జి. ప్రసాదరావు, కె.ఎస్.ఐ. ప్రియదర్శిని, కె.సామ్రాజ్యం, కె. సూర్య కుమారి.సుమారు రెండు గంటలసేపు విద్యార్థులు గణిత గ్రంథాలయాన్ని ఈసందర్భంగా పరిశీలించారు. రామానుజన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు వైసిపి ఇన్చార్జి సూర్య ప్రకాష్ పరామర్శ.

ప్రజాభూమి రామచంద్రాపురం.

తాళ్లరేవు మండలం ఇంజరం వద్ద కే .గంగవరం మండలానికి చెందిన పలువురు రోడ్డు ప్రమాదానికి గురవడంతో రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ యానాం ప్రభుత్వాసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. ఈ మేరకు బుధవారంకే గంగవరం మండలం సత్యవాడ గ్రామానికి చెందిన కొందరు ఆటోలో ఉప్పలగుప్తం వెళ్తుండగా ఇంజరం గ్రామం దగ్గర వెళ్తున్న ఆటోను వెనుకనుండి వ్యాన్ ఢీ కొట్టడంతో ఆటోలో ఉన్న ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు, ఈ ఘటనలో 10మంది గాయాలపాలయ్యారు , అలాగే ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు మిగిలిన వారిని దగ్గరలో ఉన్న యానం ఏరియా ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు . విషయం తెలిసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ తోపాటు కె. గంగవరం మండలం కన్వీనర్ పెట్ట శ్రీను యానాం ఆసుపత్రికివెళ్లి క్షతగాత్రులను పలకరించారు,అలాగే ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఈసంధర్భంగా ఆయన కోరారు.

## టెంట్ హౌస్ వర్తక వ్యాపార సంఘంనూతన కార్యవర్గ ఎన్నిక

### అధ్యక్షుడిగా గూడవల్లి అర్జున్ రావు- కార్యదర్శిగా జి కృష్ణమోహన్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండల శ్రీ సత్య దేవా టెంట్ హౌస్ వర్తక వ్యాపారుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం ఏకగ్రీవం అయింది.శ్రీ సత్య దేవా టెంట్ హౌస్ వర్తక వ్యాపారుల సంఘం నూతన అధ్యక్షుడిగా గూడవల్లి అర్జునరావు, కార్యదర్శిగా గూడుపు కృష్ణ, ఉపాధ్యక్షుడిగా కోన బాబు,ట్రెజరర్ గా బస దుర్గా ప్రసాద్,జాయింట్ కార్యదర్శిగా జి. కృష్ణమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గూడవల్లి అర్జున్ రావు మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని,టెంట్ హౌస్ వర్తక వ్యాపారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సంఘ సభ్యులకు లబ్ధి పొందేలా తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టెంట్ హౌస్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ధాన్యం సేకరణకు సర్వ సన్నద్ధం కావాలి.జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి

ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం సేకరణకు సర్వసన్నద్ధం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి లైన్ డిపార్ట్మెంట్ అధికారులను మిల్లర్లను కోరారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో రబీ సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియ సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కార్యాచరణ ఉండాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని ఆదేవిధంగా రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు పటిష్ట ప్రణాళికతో సన్నద్ధంగా వుండాలని అధికారులను ఆదేశించారు. రబీ ధాన్యం సేకరణకు సంబంధించి బ్యాంక్ గ్యారంటీలు, రెన్యువల్, బఫర్ గోదాముల వినియోగం, తేమ తూనికల పరికరాలు, గోనెసంచులు, రవాణా లేబరు టెక్నికల్ అసిస్టెంట్స్, విఏఏ జిపిఎస్ కోఆర్డినేట్స్ తో వాహనాల మూమెంట్ కొరకు కస్టోడియన్ అధికారులుగా సమర్థులను నియమాకం, మిల్లర్ల ఎకనాలెడ్జ్మెంట్, ట్రక్ సీటు, జనరేషన్ ఎఫ్ టి ఓ జనరేషన్ కాగిత రహిత డిజిటల్ లావాదేవీలు ఇత్యాది అంశాలపై సమీక్షించారు. జిల్లాలో



ఈ-పంట నమోదు ఆధారంగా చూస్తే రబీలో 1,64,854 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగింద ని, 6,17,000 మెట్రిక్ టన్నుల మేర ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశముందని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అధికారులను అదేశించారు. రబీ ధాన్యం సేకరణకు జిల్లాస్థాయిలో జేసీ చైర్మన్గా ఆర్టీవోలు, పౌరస రఫరాల డీఎం, డీఎస్వో, డిఏవో తదితర అధికారులు సభ్యులుగా కమిటీ ఉందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన 404 రైతు సేవ కేంద్రాలలోని కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందాలని విస్తృత ప్రచారం గావించాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మిల్లుల సామర్థ్యాలను ముందుగానే తనిఖీ ద్వారా అంచనా వేయాలన్నారు. ధరల స్థిరీకరణకు చర్యలపై వివిధ శాఖల అధికారులతో డిఎస్ఓ ఎ.ఉదయ భాస్కర్ సమీక్షించారు. నిత్యావసర సరుకులు కూరగాయల ధరల స్థిరీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు గిట్టుబాటు ధరల్లేక ఇబ్బందులు పడకూడదని, ప్రభుత్వం అండగా ఉంటుందన్న భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. కూరగాయలు, ఇతర పంటల ధరల పర్యవేక్షణకు వ్యవసాయ, మార్కెటింగ్, తూనికలు కొలతల శాఖల సహకారంతో రైతులకు మద్దతు ధర దక్కడంతోపాటు వినియోగదారులకు ధరలు అందుబాటులో ఉంచాలన్నారు. ధరల్లో హెచ్చుతగ్గులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎవరికీ ఇబ్బంది లేని రీతిలో సమతుల్యం చేయాలన్నారు. వ్యవసాయ తనిఖీ తోపాటు రియల్ టైం గవర్నెన్స్ అనుసంధానించి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు, డి సి ఓ ఎస్ మురళీకృష్ణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, ఏడి మార్కెటింగ్ విశాలాక్షి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ నాగలక్ష్మి, తూనికలు కొలతలు కంట్రోలర్ రాజేష్, రవాణా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వైసిపిలో మారుతున్న సమీకరణలు పదవులను కాపాడు కునేందుకు విందు రాజ కీయాలు

### బిసి స్థానాల్లో కులాలపోరు
### ఉప్పలగుప్తం లో జెంటిల్మెన్ ఒప్పందం తెరపైకి

ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసిపి శ్రేణులు రాష్ట్రంలో అధికారంలో వుండగా కుదుర్చుకున్న ఒడంబడిక ప్రకారం ఎంపిపి పదవులు వదులు కునేందుకు సాహచించ లేక పోతున్నారు. కాట్రేనికోన ఉప్పలగుప్తం ఎంపీపీ పద వులు వైసీపీ పార్టీ ఆధిక్యతతో వున్నాయి. ప్రస్తుతం ఉప్పలగుప్తం ఎంపిపి పదవిఒడంబడిక ప్రకారం దంగేటి రాంబాబు సతీమణి వీర అచ్యుత జానకి తప్పు కోవలసివుంది ఆది లో కుదిరిన ఒప్పందం ప్రకారం మూడున్నర సంవత్సరాలు ఆమెకు, మరో సంవత్సరన్నర తరువాత ఉప్పలగుప్తం ఎంపిటిసి చిక్కం త్రినాధ్ కు ఇచ్చే ఒప్పందం నాటి మంత్రి విశ్వరూప్ సమక్షంలో ఎంపిటిసి లందరి సమక్షంలో కుదిరింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇప్పటి పరిస్థితులను బట్టి జెంటిల్మెన్ ఒప్పందాన్ని తెరమీదకి తేస్తే అసలుకే మోసం వచ్చే అవకాశం ఉన్నందున ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సోమవారం దంగేటి రాంబాబు చిక్కం మైనర్ బాబు మధ్య రాజీ ప్రయత్నాలు చేపట్టినా కొందరు







మంత్రి విశ్వరూప్ వచ్చేవరకు రాజీ పడ బోమని వంగా గిరిజా కుమారిజున్నూరి వెంకటేశ్వరరావు మోటూరి సత్తెం కాపు ఒడంబడిక ప్రకారం జరగాలని పట్టు బట్టుతుం డగా వైసిపి నాయకులు కూడా కొందరు మద్దతు తెలియ జేస్తున్నట్టు తెలిసింది. ఇదిలా వుండగా మిగిలిన సమయం కూడా తన సతీమణి అచ్చుత జానకి కొనసాగేవిధంగా రాంబాబు ఎంపిటిసిలతోపాటు వైసిపి శ్రేణులందరిని తన వైపు త్రిప్పుకునేందుకు బుధవారం కాట్రేనికోన మండ లం చెయ్యేరు సత్తెమ్మ చెట్టు వద్ద ఎంపీటీసీ లతోపాటు వైసీపీ ప్రముఖులకు విందు ఏర్పాటు చేశారు. జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం ఎన్నిక నిర్వహిస్తే మెజార్టీ 9 మంది ఎంపీటీసీ లు ఓటు వేయాలి. ఈ ప్రక్రియ చేపడితే ముగ్గురు ఎంపీటీసీలు దేశం పంచకు చేరితే ఎంపీపీ కాస్త దేశం ఖాతాలోకి వెళు తుంది. అవిశ్వాసం పెట్టే సత్తా దేశం పార్టీకి ఎక్కడా కనిపించడం లేదు. 12 మంది ఎంపిటిసి లు అవిశ్వాసంలో ఉండాలి. విజయోత్సవంగా నేటి విందు సమావేశాన్ని దంగేటి రాంబాబు ఏర్పాటు చేసారు. జిల్లాలోని వైసిపి శ్రేణులంతా ఇక్కడకు చేరుకునిమంతనాలు చేపట్టారు. ఇక కాట్రేనికోన ఎంపిపి పదవి బిసి మహిళకు కేటాయించగా మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన పాలెపు లక్ష్మి ఎంపిపి గా బాధ్యతలు స్వీకరించారు. ఆమే అనారోగ్యంతో మృతి చెందగా ఆ పదవి వైస్ ఎంపిపిగా ఉన్న కందికుప్ప కు చెందిన వైసిపిఎంపిటిసిపిడిద అరుణ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతము ఆ పదవిని బిసిలో శెట్టిబలిజ సామాజిక వర్గం కావాలని పట్టు పడుతుండగా మాజీ ఎం ఎల్ ఏ పొన్నాడ సతీష్ తన సామాజిక వర్గంనకుచెందిన పల్లం గ్రామానికి చెందిన ఎంపిటిసి కోలాటి సత్యవతికి కట్ట బెట్టేందుకు నిర్ణయించి నట్టు సమాచారం. మండలపరిషత్ లో 21మంది ఎంపిటిసిలుండగా ఒకరు రాజీనామ చేసారు. ఒకరు మృతిచెందారు. 16 స్థానాలు వైసిపికి వుండగా ముగ్గురు టిడిపికి చెందినవారున్నారు. ఈ నెల 27 గురు వారం ఎన్నిక జరగ వలసివుండగా చెయ్యేరు సత్తెమ్మ గుడి వద్ద వైసిపి శ్రేణులంతా విందులో పాల్గొనడం చర్చ నీయాంశంగా మారింది.

## విద్యార్థులకు అందుబాటులో "వినదగు నెవ్వరు చెప్పిన" శీర్షిక.

### చాగంటి ప్రవచనాలు ఆధారంగా ముద్రించిన పుస్తకం విద్యార్థులకు దోహదం.
### హసన్ బాధ పాఠశాలలకు అందజేసిన సర్పంచ్ సతీష్ రావు.

ప్రజాభూమి, రామచంద్రపురం.







బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఆధారంగా ముద్రించిన "వినదగునెవ్వరు చెప్పిన" శీర్షిక భావితరాల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఆ పుస్తకములను ఆసన్నపేట గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల లైబ్రేరీలలో విద్యార్థులు చదువుకొనుటకు అందుబాటులో ఉంచాలనే సంకల్పంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అందజేశారు.నైతిక విలువలు కొరువడుతున్న ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరికీ, ప్రతీ విద్యార్థికి వారిలో నైతికత పెంపొందించడానికి వారి సత్ప్రవర్తనకు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు , ఎంద రెందరో మహానుభావులు మనకందించిన అనేక మంచి విషయములను వినదగు నెవ్వరు చెప్పిన శీర్షికతో వచ్చిన ఈపుస్తకాలు లు ఎంతగానో దోహదం పడతాయని సర్పంచ్ తెలియజేస్తూ,ఈ పుస్తకం ప్రతీ ఒక్కరి ఇంట్లోను ఉండాలని సర్పంచ్ నాగిరెడ్డి సతీషరావు సూచించారు.ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు రామాయణ,మహాభారత, భాగవతం వంటి ఆధ్యాత్మిక ప్రవచనాలతో పాటు సమాజ హితాన్ని కోరి అనేక సామాజిక ప్రవచనాలు కూడా అందిస్తూ మనందరి అభ్యున్నతిని ఆకాంక్షిస్తున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకి ఆయన ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్దులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.

## పీఎంపీలకు పోస్టల్ బీమా

ప్రజా భూమి జగ్గంపేట



కమ్యూనిటీ పారామెడిక్స్%ఒ%ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) జగ్గంపేట, గండేపల్లి మండలాల సభ్యులకు బుధవారం స్థానిక బిలాల్ షాదీఖానా నందు రాజమండ్రి కి చెందిన సన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ బాండ్ లను హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ జమ్ము కోదండరామ్, డాక్టర్ నక్కా సుధాకర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నూరుద్దీన్ బాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ కోదండరామ్ మాట్లాడుతూ అధిక రక్తపోటు వల్ల వచ్చే ఇబ్బందులలో పక్షవాతం ఒకటని,ఎవరికైనా బ్రెయిన్ స్ట్రోక్ పక్షవాతం వస్తే తొలి మూడు గంటలలో చికిత్స అందిస్తే ఆ రోగిని పక్షవాతం బారిన పడకుండా కాపాడవచ్చని అన్నారు. అలాగే నరాలకు సంబంధించిన రుగ్మతల గురించి వివరించారు. డాక్టర్ నక్కా సుధాకర్ మాట్లాడుతూ ఈ వేసవికాలంలో వడగాల్పుల వల్ల వచ్చే జ్వరాల గురించి చేయు ప్రాథమిక వైద్యం తెలిపారు. అత్యవసర సమయంలో పీఎంపీలు అందించే ప్రథమ చికిత్సల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గౌరవ సలహాదారు కోన చిన్నారావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణ లో కీలకమైన పీఎంపీ లకు జీవిత భీమా ఏర్పాటు చేసిన సన్ స్టార్ హాస్పిటల్ వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర మీడియా కన్వీనర్ బళ్ళా శ్రీనివాసరావు, మండల కార్యదర్శి జగతా బాబ్జీ, కోశాధికారి ఏ సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులు టీఎన్ మూర్తి,పి నాగరాజు, ఎస్కే వలీషా,కుమార్,దువ్వూరి శ్రీనివాస్, కే కృష్ణ, జగదీష్, కె రామమూర్తి లతో పాటు హాస్పిటల్ మేనేజర్ వి సందీప్ లతో పాటు సభ్యులు హాజరయ్యారు.

## ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యా యత్నంపై విచారణ జరపాలి.....

### లైంగిక వేధింపులకు పాల్పడిన డాక్టర్ పైవెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని

### మాజీ రూడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం.







స్థానిక బొల్లినేని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఫార్మర్స్ విద్యార్థిని కుటుంబ సభ్యుల పరామర్శించిన అనంతరం ఐ సి యు వార్డులో ఉన్న చికిత్స పొందుతున్న విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ని షర్మిళ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థినికి జరిగిన అన్యాయం రెండు మూడు రోజులు తర్వాత వెలుగులోకి రావడం చాలా బాధాకరమైన విషయం, ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ఇలాంటి విచారకరమైన ఘటనలు చాలా జరుగుతున్నాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని విమర్శించారు. ఫార్మసీ విద్యార్థికి జరిగిన అన్యాయాన్ని మా వైఎస్ ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని కుటుంబ సభ్యులకి చెప్పారు.న్యాయం జరిగే వరకు బాధిత యువతికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఒక ఫార్మసీ కాలేజీలో చదువుతూ నగరంలోని ఒక హాస్పిటల్లో ఇంటర్నన్ షిప్పు చేస్తున్న విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని పోలీసు వారిని ఆమె డిమాండ్ చేసారు. అలాగే వేధింపులకు పాల్పడిన డాక్టర్ ని వెంటనే అరెస్టు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత యువతికి పూర్తిగా అండగా ఉంటామని,మాజీ ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ మాజీ రుడా చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి తెలిపారు. అలాగే బాధితురాలని పరామర్శించిన వారిలో వైఎస్ ఆర్సిపి బీసీ నాయకులు బూడిద శరత్ కుమార్, వైఎస్ఆర్సిపి ఎస్సి నాయకులు కాటం సంజయ్ కాంత్, వైయస్సార్సీపి సిటీ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె షరీఫ్, వైయస్సార్సీపి ఆటో యూనియన్ నాయకులు పోసి బాబు,ఎం శేఖర్, ఎం రెడ్డి, మరియు తదితరులు ఉన్నారు.

## దేవాలయ భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విజయమ్మను ఆహ్వానించిన దేవాలయ కమిటీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణానికి సమీపంలోని బండి నరవ ప్రాంతంలో కడప జిల్లాలోని ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన దేవాలయ సముదాయ నిర్మాణంలో భాగంగా ఏప్రిల్ 13వ తేదీన జరగబోవు శ్రీ నందీశ్వర స్వామి దేవాలయం (108శివలింగముల) భూమి పూజ కార్యక్రమానికి బద్వేల్ తాలూకా మాజీ శాసనసభ్యులు కొణిజేటి విజయమ్మని మరియు బద్వేల్ తాలూకా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డిని దేవాలయ కమిటీ సభ్యులు సాదరంగా భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి నరవ దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాసులు, కమిటీ సభ్యులు వాకా చంద్రశేఖర్, వడ్డమాను రాజారెడ్డి, పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, రమణారెడ్డి, ఫణీరావు స్వామి, కలవకూరి రమేష్, కల్లూరు రామ్ భూపాల్ రెడ్డి, బీరం రామకృష్ణారెడ్డి ,రాంభూపాల్ రెడ్డి, ,వెంకట్రామిరెడ్డి, చెన్నం శెట్టి సుబ్బరాయుడు ,కశ్యం శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మసీద్ పై వెళ్లిన విద్యుత్ తీగలను తక్షణమే తొలగించాలి

### విద్యుత్ అధికారులను కోరినమున్సిపల్ వైకాపా ఇన్చార్జ్, చైర్మన్ లు

ప్రజాభూమి, పులివెందుల



రంజాన్ పండుగ సమయంలో విద్యుత్ తీగల వలన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని విద్యుత్ అధికారులకు మసీదు పై వెళ్లిన విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని పులివెందుల మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, ఛైర్మెన్ వరప్రసాద్ లు తెలిపారు. పట్టణంలోని స్థానిక చెన్నా రెడ్డి కాలనీలో ఉన్న మసీద్ భవనం పై అత్యంత ప్రమాదకరమైన స్థాయిలో తక్కువ ఎత్తులో విద్యుత్ తీగలు వెళ్లాయి అని ఈ విష యాన్ని మసీద్ ముస్లిం పెద్దలు,మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి ,మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ దృష్టి కి తీసుకెళ్లారు. బుధవారం వారు మసీద్ ను సందర్శించి అక్కడ పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాబోయే రంజాన్ పండుగను పురస్కరించు కుని చేతికి అందే ఎత్తులో అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్తు తీగల వలన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి అని వారన్నారు. తక్షణమే విద్యుత్ తీగలను మసీద్ పైన తొలగిం చాలని విద్యుత్ అధికారులకు చరవాణిలో తెలియచేశారు.

## రోడ్డు ప్రమాదం లో గాయపడిన విద్యార్థులను పరామర్శించిన వైఎస్సార్సీపీ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



స్థానిక నూతన ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థుల ఆటో ఎదురుగా వస్తున్న స్కూటర్ ను తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన బుధవారం ఈ ఘటనలో గాయపడిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్న విషయం తెలుసుకు న్న మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జేసీయస్ ఇంచార్జి పార్నపల్లి కిషోర్, నియోజవర్గ విద్యార్థి విభాగ నాయకులు జశ్వంత్ రెడ్డి ఆసుపత్రి కి వెళ్లి వారిని పరామర్శిం చారు. అనంతరం డాక్టర్ లతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోకుండా ఓవర్ లోడ్ తో వెళ్లే వాహనాల ను సీజ్ చేయాలని పోలీస్ అధికారులను వారి కోరారు. అలాగే రూల్స్ పాటించకుండా ఇష్టాను సా రంగా వెళ్లే వాహనాలపై కేసులు నమోదు చేయాలని వారి కోరారు.

## అడవిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### అటవీ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



అడివిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ రేంజ్ అధికారి పేర్కొన్నారు. బుధవారం. జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ మరియు ప్రొద్దుటూరు సబ్ డివిజన్ అటవీ అధికారి దివాకర్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల రేంజ్ ఆఫీసర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది మల్లేపల్లి సెక్షన్ పరిధిలోని మల్లేపల్లి జెడ్పిహెచ్ స్కూల్ నందు ఎర్రచందనం అక్రమ రవాణా, వణ్య ప్రాణుల వెటాడడం మరియు అడవికి నిప్పు పెట్టడం వలన కలిగే నష్టాలు కఠినమైన అటవీ చట్టాల గురించి మైదుకూరు వీరభద్ర కలాజాత వారిచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం లో మల్లేపల్లి జడ్పీహెచ్ స్కూల్ ఉపాధ్యాయ బృందం తో పాటు అటవీ సెక్షన్ ఆఫీసర్ జీవి రమణ, బీట్ ఆఫీసర్స్ నారాయణ స్వామి, క్రిష్ణయ్య, కరుణాకర్, భారతి,వీరప్రతాప్ మరియు బేస్ క్యాంపు, మొబైల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## పక్కాగా ఉపాధి పనులు చేయాలి:ఎంపీడీవో రమణారెడ్డి

ప్రజా భూమి పోరుమామిళ్ల:



ఉపాధి పనులను పక్కాగా నిర్వహించేలా సిబ్బంది నిరంతర పర్యవేక్షణ చేయాలని ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని చల్లగిరిగెల పంచాయతీలో ఉపాధి పనులను పరిశీలించారు. అనంతరం స్థానిక శ్రీ శక్తి భవన్లో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఇంటి పన్ను, జిపిడిపి, ప్రభుత్వం నిర్దేశించిన వివిధ రకాల సర్వేలలో ప్రగతిని సమక్షించారు. ఇప్పటికే కలెక్టర్ తాగునీటిపై పలు రకాల సూచనలు అందజేశారని వాటన్నింటినీ పాటించి వేసవిలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని, ఎక్కడ అపరిశుభ్రత ఉండకూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, రాజీవ్ రెడ్డి, మాబు రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వేంపల్లెలో టీడీపీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని గండి రోడ్డు నందు గల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కార్యాలయం లో అభిమానులు కేక్ కట్ చేసి రాంగోపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ జీవీ రమణ, డివి.సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు రమేష్, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, సాయికృష్ణా రెడ్డి, జయశంకర్ రెడ్డి, పూర్ణచంద్ర రెడ్డి ల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి శివ, పురుషోత్తం రెడ్డి, భాను కిరణ్, ప్రకాష్, రవి యాదవ్, సతీష్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు గారు కడపపై కక్షయేల?

### కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రాయలసీమ ఎంతో వెనకబడినటువంటి ప్రాంతం. ఈ ప్రాంతంలో వ్యవసాయానికి భూములు చాలా తక్కువగా ఉంటాయి నీటిపారుదల సౌకర్యము చాలా తక్కువ ఉంది అని కాంగ్రెస్ పార్టీ పులివెందు ల నియోజకవర్గ ఇన్చార్జ్ మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి ఈ సందర్భంగా బుధవారం విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ కడప లాంటి ప్రాంతాన్ని పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేయవలసి ఉన్నప్పటికీ ఇంతవరకు ఏమీ చేయలేదు, పెద్దపెద్ద పరిశ్రమలు వెనుకబడినటువంటి రాయలసీమ ప్రాంతానికి రావాలంటే కొంచెం కష్టంతో కూడుకున్న టువంటి పని ఆయన అన్నారు. ఒకవేళ పెద్దపెద్ద కర్మాగారాలు ఏర్పడినప్పటికిని అక్కడ ఉద్యోగ అవకాశాలు నైపుణ్యం కలిగినటువంటి ఇతర ప్రాంత ప్రజలు పొందే దానికి అవకాశం ఉంటుందే కానీ స్థానిక ప్రజలకు అటువంటి అవకాశం ఉండ దు అన్నారు. స్థానిక ప్రజలు వారికి అందుబాటులో ఉన్నటువంటి నిధులను ఉపయోగించుకుని చిన్న మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుంటే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా దొరుకుతాయి అన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు కోసం అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించే కార్యా లయాన్ని కడప సమీపంలోని కొప్పర్తి పారిశ్రామికవాడ నుంచి అమరావతి ప్రాంతానికి తరలించటం సిగ్గుచేటు దారుణం ఘోరం మోసం అన్నారు. దీనికి ఏ పదము వాడినా అది తక్కువే అవుతుంది కానీ ఎక్కువ కాజాలదు అన్నారు.కూటమి సారథ్యంలని ప్రభుత్వం రాయలసీమ ప్రాంతం పై తీవ్రమైన టువంటి వివక్ష చూపుతుంది అనేటువంటి దానికి ఇది మొదలు అన్నారు. రాయలసీమ ప్రాంతానికి కడప కేంద్రంగా ఉంటుంది ప్రకాశం నెల్లూరు చిత్తూరు అనంతపురం, కర్నూలు ప్రాంతాలకు సమదూరంలో కడప ఉంటుంది అన్నారు. అటు వంటి కడపలో ఉన్నటువంటి చిన్న మధ్యతరహా పరిశ్రమల శిక్షణా కేంద్రాన్ని అమరావతి ప్రాంతానికి తరలించడం దురదృష్టకరం అన్నారు.అమరావతి ప్రాంతానికి కానీ ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి కృష్ణ గుంటూరు జిల్లాలలో గాని ఎక్కడ ఈ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు యొక్క కార్యకలాపాలు ఉండవు అన్నారు. అంటే ప్రజల ఒక్కసారి గమనించాలి అమరావతి ప్రాంతంలోనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉండాలి అని ఒకే ఒక ఉద్దేశంతో తరలిస్తున్నారు ఆయన మండిపడ్డా రు. దీని వలన బ్యాంకు యొక్క సిబ్బంది, ఖాతాదారులు ఎంతో వ్యయ ప్రయాసలకు గురి అవుతారు అని తెలిసినప్పటికినీ వీరి యొక్క యోగక్షేమాల గురించి ఆలోచించకుండా నేను కలలు కన్నటువంటి అమరావతి ప్రాంతాన్ని ఒక విఫల రాజధానిగా కాకుండా చేయాలి అనే ఉద్దే శంతో ఈ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు యొక్క కేంద్ర కార్యాలయాన్ని కూటమి ప్రభుత్వం అమరా వతి ప్రాంతానికి తరలిస్తా ఉంది ఆయన అన్నారు. నాయకులు ఎప్పుడైనా పౌరుషాలకు, పంతాలకు, గొప్పలకు పోకుండా ప్రజలకు ఏది ఉపయోగకరమై తే అది చేసేటటువంటి మనస్తత్వం కలిగి ఉండాలి అన్నారు. కానీ ప్రస్తుతం ఉన్నటువంటి పాలకులు ప్రజలు ఏమైపోతే ఏమి మా యొక్క రాజకీయ లక్ష్యాలు నెరవేరితే చాలు అనే కోణంలో ఆలోచిం చడం చాలా చాలా దురదృష్టకరం అన్నారు. డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యా లయాన్ని కడపలో స్థాపించినారు అన్నారు. దీనికి ఈ మధ్యనే అనగా గత ప్రభుత్వం చివరి పని దినాలలో కడపకు సమీపంలోనే యోగివేమన యూనివర్సిటీ దగ్గరలో 110 ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించడం జరిగినది అన్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చినది అన్నారు.ఈ కూటమి ప్రభుత్వము విశ్వవిద్యాలయాన్ని విజయవాడలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంతానికి తరలించడానికి ఏర్పాటు చేస్తున్నది అన్నారు.ఇది కూడా కొద్ది కాలము తర్వాత అమరావతి ప్రాంతంలోనే నూతన భవనాలను ఏర్పాటు చేసి ఉంచుతారు అనేటువంటి దానికి ఎటువంటి సందేహము లేదు అన్నారు. ఇలా రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి అనేక అనేక ప్రభుత్వ కార్యాల యాలను, విద్యాలయాలను కూటమి ప్రభుత్వము అమరావతి ప్రాంతానికి తరలిస్తూ కడప మీద తీవ్రమైనటువంటి కక్షపూరితంగా వ్యవహరించుతున్నది అన్నారు. కడప ప్రజలు రాష్ట్రంలో ఉన్నటువంటి రెండు ప్రాంతీయ పార్టీలను సమదృష్టితోనే ఆదరించుచున్నారు అన్నారు.అంటే కడప జిల్లాలో పది అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను ఏడు నియోజకవర్గాలను తెలుగుదేశం పార్టీకి అందించినది, అయినప్పటికీని కడప ప్రాంతం పైన తెలుగుదేశం అధినేత, కూటమి ప్రభుత్వ సారథి అయినటువంటి చంద్రబాబు నాయుడు సవతి తల్లి ప్రేమను చూపిస్తూ కడప ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని కార్యాలయాలను తన లక్ష్యసిద్ధి కోసం అమరావతి ప్రాంతానికి తరలిస్తున్నారు ఆయన అన్నారు. ఇలా ఒక ప్రాంతం లో స్థాపించబడినటువంటి కార్యాలయా లను విద్యాలయాలను మరొక ప్రాంతం మీద ప్రేమతో తరలించడం ఎంత మాత్రం తగదు అన్నా రు. ఇలాంటి ప్రయత్నాలు ఎన్ని ఎన్ని చేసినను అమరావతి ప్రాంతాన్ని ఒక అద్భుతమై నటువంటి రాజధానిగా తీర్చిదిద్దలేరు అన్నారు. ఈ విధంగా ఇతర ప్రాంతాలను అణిచివేయడం ద్వారా అమరావతిని అభివృద్ధి చేద్దాము అనుకుంటే ఆ ప్రాంత ప్రజల యొక్క కన్నీరు అమరావతి ప్రాంతానికి శాపం అవుతుంది కానీ మంచి జరగదు అన్నారు. ఇటువంటి విషయాల మీద గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టు పార్టీలతో కలసి పోరాటం చేస్తున్నప్పటికిని కూటమి ప్రభు త్వము ఏ ఒక్క చిన్న ప్రకటన చేయకపోవట ము శోచనీయం అన్నారు.

## కాశినాయన జ్యోతి క్షేత్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తాం

### బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ..

ప్రజాభూమి పోరుమామిళ్ల:



శ్రీ కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రాన్ని బుధవారం సందర్శించిన జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, కడప జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి బద్వేల్ కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి జ్యోతి క్షేత్రానికి అనుమతులు వచ్చేలా కృషి చేస్తామని క్షేత్ర అభివృద్ధికి ఏమి చేయాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి లోకేష్ , కేంద్ర ప్రభుత్వంతో అన్ని విధాల క్షేత్ర అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. దివంగత మంత్రి బిజివేముల వీరారెడ్డి హయం నుండి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు బద్వే నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి వరకు కాసినాయన క్షేత్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని తెలియజేశారు. గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న అవినాష్ రెడ్డి గతంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి జ్యోతి క్షేత్రానికి ఏమి చేశాని ప్రశ్నించారు. పార్లమెంటులో మాట్లాడిన వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి దొంగ మాటలు మాట్లాడాడని ఎద్దేవా చేశారు. స్థానిక నాయకుడైన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఏనాడైనా జ్యోతి క్షేత్ర అభివృద్ధి కోసం ప్రయత్నించిన పాపను పోలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కాశీనాయన జ్యోతి క్షేత్రానికి 13 ఎకరాలు అనుమతులు తీసుకొని సకల సౌకర్యాలు సమకూరు స్తామని పేర్కొన్నారు.త్వరలోనే జ్యోతి క్షేత్రం పూర్వ వైభవం కన్నా ఎక్కువ రేట్లు అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డమాను రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బసిరెడ్డి రవీంద్రారెడ్డి, బంగారు గురివిరెడ్డి, ఎన్టీఆర్ సుధాకర్ రెడ్డి, సర్పంచ్ యనమల సుధాకర్,ఎంపిటిసి కల్వకూరి రమణ, తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంగనాథస్వామి నూతన రధం (తేరు) ప్రభుత్వ అనుమతి మంజూరు

### దేవాదాయ శాఖ మంత్రి, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపిన భక్తులు

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలో అతి పురాతనమైన రంగనాథ స్వామి ఆలయానికి నూతన రథం (తేరు) ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది . గత ప్రభుత్వంలో 60 లక్షలతో నూతన రథాన్ని నిర్మించడానికి గతంలో టెండర్లు నిర్వహించారు. అయితే ప్రభుత్వం మారడం తో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీంతో భక్తులు, ప్రజలు ఈ విషయాన్ని ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దృష్టికి తేవడంతో ఆయన స్పందించి ఈ విషయాన్ని దేవదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకుపోయి రంగనాథ స్వామి ఆలయ విశిష్టత, తేరు తిరణాల గురించి వివరించారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత అధికారులకు టెండర్లను ఆమోదించి ,పనులు ప్రారంభింప చేయాలనీ ఆదేశించారు. ఆమేరకు దేవాదాయ కమీషనర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు .ప్రభుత్వ నిర్ణయం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు . అలాగే మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జేఎన్టీయూ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

ప్రజాభూమి పులివెందుల టౌన్



జేఎన్టీయూ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు కడప జిల్లా పోలీస్ కళా జాగృతి బృందం వారిచేకడప జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ కళా జాగృతి బృందం వారిచే “సే నో టు డ్రగ్స్ సేవ్ యువర్ లైఫ్” అంటూ మత్తు పదార్థాలపై నాటిక,పాటల రూపంలో అవగాహనను కల్పించారు.మత్తు పదార్థాలకు బానిసంటే మరణమే, బానిసైన వ్యక్తి మాత్రమే కాక వారి కుటుంబం తద్వారా దేశం కూడా ఇబ్బంది పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కడప పోలీస్ కళా జాగృతి బృందం సుబ్రహ్మణ్యం,నరసింహులు, ఊహమ్ కుమార్, మీసక్ బాబు, శ్రీరామ్ ,మధు ,సుశీల, కరుణాకర్ గారు వారి ఆటపాట నాటికలతో విద్యార్థులను అల్లరిస్తూ మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను చాలా చక్కగా సవివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి, విష్ణువర్ధన్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ అంటే మరణం ఆ బారిన పడకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆదేశించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్లూరు శేష మహేశ్వరమ్మ మాట్లాడుతూ మత్తు పదార్థాలను డ్రగ్స్ భూతాన్ని తరిమి కొడతాం,డ్రగ్స్ రహిత సమాజం సమాజ సంక్షేమం దిశగా పయనిద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణ , గంగాధర్ ,శ్రీనివాసులు, రామాంజనేయులు ,నర్మదా, కాంతమ్మ పాల్గొని వారి విలువైన సమాచారాన్ని విద్యార్థులకు అందించారు. యువతను రక్షిద్దాం వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుదాం, విద్యార్థులచే మత్తు పదార్థాలు జోలికి వెళ్ళమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాంబయ్య,ఎస్.జె.సరిత, అధ్యాపక,అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఆత్మీయ ఇఫ్తార్ విందు

### ముఖ్య అతిథులుగా పుర ప్రముఖులు

### జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణ లోని శ్రీరామ థియేటర్ సమీపంలో ఉన్న పాత ఈదుగా ఆతిక్ మసీద్ లో బుధవారం జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరుల ఆత్మీయ ఇస్తారు విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని నూరుల్లాహ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగా ధర్ రెడ్డి జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లె కిషోర్, కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమ ఇఫ్తార్ విందుకు హాజరైన ముఖ్య అతిథులకు ముందుగా ప్రత్యేక ఆహ్వానం పలికి దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం ఉపవాసం విడిచే సమయంలో పం డ్లు,ఫలహారాలతో మసీదులో మత పెద్దల ఆధ్వర్యంలో నమాజ్ పాటించి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నూరుల్లాహ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు భోజన కార్యక్రమాలలో ముఖ్య అతిథులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అనంతరం వైయస్ మనోహర్ రెడ్డి ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు సోదరీమణులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆతిక్ మసీద్ కమిటీ సభ్యులు , ముస్లిం మత పెద్దలు, ముత్తవలీలు, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# కందులు, శనగలు కేంద్రాన్ని ప్రారంభించిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం నందు ఎ.పి.మార్క్‌ఫెడ్, నా ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కందులు,శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కందులు, శనగలు కొనుగోలులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే తర్లుపాడు సహకార సొసైటీ జనసేనకు కేటాయించడం పై మార్కాపురం నియోజక వర్గ శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు భాషాపతి రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు వెలుగొండా రెడ్డి, కందుల రోహిత్ రెడ్డి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, గుంటు రత్నకుమార్, వెలుగు కాశీరావు, సూరే సువర్ణ, మహేష్, సునీల్, టిడిపి తర్లుపాడు గ్రామ అధ్యక్షులు సుబ్బయ్య, ఈర్ల వెంకటయ్య, మేకల వెంకట్, కాలంగి శ్రీను, గోసు వెంకటేశ్వర్లు, మండల అగ్రికల్చర్ అధికారులు, సహకార సొసైటీ కార్యదర్శి వారి సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందులకు కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ, ఎస్టీ నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీ శివారులో నివసిస్తున్న ఎస్సీ,ఎస్టీలకు గత 30 సంవత్సరాల గా స్మశాన వాటిక లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ప్రజా సమస్యలపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీలు అందరు కలిసి అర్జీ ఇచ్చారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెంటనే స్పందించి అధికారులుతో మాట్లాడి ఎస్సీ,ఎస్టీలకు వెంటనే స్మశాన వాటికకు కొంత భూమిని కేటాయించారు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి శంకుస్థాపన చేసినందుకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి,నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ నియోజకవర్గ కన్వీనర్ కందుల రామిరెడ్డి కి ఎస్సీ,ఎస్టీల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో టిడిపి ఎస్సీ నాయకులు నందం శేఖర్, మాజీ కౌన్సిలర్ చిత్తారి పెద్దన్న, అల్లూరయ్య,కోళ్ల మల్లికార్జున, దుద్దుకూరి ఎల్లప్ప నందం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వృద్ధ మహిళకు నిత్యవసర సరుకులు అందుచేత

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్నటు వంటి జమ్మలమూడి బాలనాగమ్మ అనే వృద్ధ మహిళకు వచ్చే పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తూ బ్రతుకు జీవనం దుర్లభంగా మారడంతో సహాయం చేసేవారు లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో సహాయం చేయమని కోరగా వెంటనే స్పందించి వెన్నా శ్రీధర్ ఆర్థిక సహకారంతో బాలనాగమ్మకు బియ్యం బస్తా చేయడం జరిగినది ఈ మహోన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన వెన్నా శ్రీధర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూఎవరైనా దాతలు నిరుపేద ప్రజలకు ఆర్థిక సహాయం అందజేయాలన్నచో 9603580633 నెంబర్ ని సంప్రదించ వలసిందిగా కోరడమైనది ఈ మహోన్నమైన సేవా కార్యక్రమంలో వెన్న శ్రీధర్ హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఆటోను ఢీకొట్టడంతో మహిళ మృతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పెద్దారవీడు మండలం గుబ్బారు గ్రామం దగ్గర జాతీయ రహదారిపై ఆటోను గుర్తుతెలియని వాహనం ఢి కొట్టడంతో ఆటోల ప్రయాణిస్తున్న మహిళ మృతి చెందగా ఆటో నడుపుతున్న ఆమె భర్తకి గాయాలయ్యాయి. వీరిది నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహెూబిలం గ్రామం కాగా వీరు సుమారు ఏడు సంవత్సరాల క్రితం ఎర్రగొండపాలెం వచ్చి నివాసం ఉంటూ ఆటోలో కూరగాయలు వేసుకుని చుట్టుపక్కల గ్రామాలలో అమ్ముకొని జీవిస్తుంటారని తెలిసింది. మృతురాలి పేరు మానపాటి లక్ష్మీదేవి, 51 సం.లు , గాయపడిన ఆమె భర్త పేరు వెంకటేశ్వర్లు అని తెలిసింది. వీరి కుమారుడు మానుపాటి సంపత్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దరవీడు ఎస్ఐ పి అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు

## అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం,తర్లుపాడు మండలంలోని కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్కాపురం ప్రాజెక్ట్ అంగన్వాడీ కార్య కర్తలకు పోషన్ భీ, పడాయి బీ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ బి. సుశీలదేవి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు 3 వ రోజు శిక్షణలో భాగంగా పోషన్ భి పడాయి భి, దివ్యాంగ పిల్లల కు మరియు వైకల్యం గురించి, చిన్నపిల్లల ఆధారిత సంరక్షణ , వాట్సాప్ ల సహాయంతో నిత్యం నేర్పటం వల్ల వారి మానసిక మరియు మేధాశక్తి అభివృద్ధి చెందుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అటు మానసిక అభివృద్ధి మాత్రమే కాకుండా, విద్యను సరళంగా అర్థం చేసుకునేలా చేయడంలో కూడా ఆటలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ప్రత్యేకంగా ఆటల ద్వారా పిల్లలు విషయాలను వేగంగా అర్థం చేసుకోవడమే కాకుండా, శ్రమశీలత, సహకారం, ఏకాగ్రత వంటి నైపుణ్యాలను కూడా భూఅలవర్చుకుంటున్నారు.ఈ శిక్షణా తరగతుల్లో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు పాల్గొని, నేర్చుకున్న పద్ధతులను తరగతి గదుల్లో అనుసరించేందుకు సిద్ధమవుతున్నారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు సూపర్ వైజర్స్ పాల్గొన్నారు

# శని దేవుడు మీనరాశి ప్రవేశం 29న శ్రీ శనీశ్వరాలయంలో విశేష పూజలు

ప్రజా భూమి, రామచంద్రపురం





ఈనెల 29వ తేదీ శనివారం శని దేవుడి జన్మ నక్షత్రం ఉత్తరాభాద్ర నక్షత్రం మరియు శని సంక్రమణం , శని దేవుడు మీనరాశి ప్రవేశం, ఏలునాటి శని మేషరాశి ఆరంభం, మకర రాశికి ఏలినాటి శని నుంచి విముక్తి రోజు కనుక శని దేవుని పూజలకు విశేష పర్వదినం అని ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ తెలిపారు. రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర ఆలయంలో ఈనెల 29వ తేదీ శనివారం విశేష పూజలు జరుగుతాయని ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రమణ్యం శర్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని దేవునికి అత్యంత ప్రీతికరమైన శనివారం రోజు , జన్మ నక్షత్రం ఉత్తరాభాద్ర నక్షత్రం, శని సంక్రమణం, మీన రాశి ప్రవేశం ఒకేరోజు రావడం చాలా విశేషం ఈ రోజున శని ఏలనాటి ప్రారంభమయ్యే మేష రాశి వారు , అర్ధాష్టమ శని దశలో ఉన్న సింహ రాశి వారు , శని విముక్తి పొందే మకర రాశి వారు శని దేవునికి తైలాభిషేకం, శని హెూమం, విశేష పూజలు, గోపూజ చేసుకోవడం వలన ఆరోగ్య ఆర్థిక విద్య ఉద్యోగ వ్యాపార సమస్యలు తొలుగుతాయని మనశ్శాంతి సుఖ శాంతి కలుగుతాయని తెలిపారు. ప్రతి శనివారం గోమాతకు విశేష పూజలు జరుగుతాయని గోమాత పూజలో పాల్గొన్న వారికి సకల పాపాలు నివృత్తి అవుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పర్వదినం రోజు శ్రీ శనీశ్వర స్వామి వారి పూజలో పాల్గొని తమ కష్టాలను తొలగించుకోవాలని కోరారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు ఏర్పాటు చేశారని, అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తారని తెలిపారు.

# రైతులకు భూసార పరీక్షా పత్రాలు పంపిణీ సాయిల్ నమూనా ప్రకారమే ఎరువులు మందులు వాడాలి

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని ఉప్పలూరు గ్రామ సచివాలయంలో రైతులకు భూసార పరీక్షా ఫలితాల పత్రాలను వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి,పరిశీలన కొరకు కడప లో ఉన్న భూసార పరీక్షా కేంద్రం నకు పంపడం జరిగింది అన్నారు. అనంతరం ఫలితాలకు సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డ్స్ ను రైతులకు అందచేసి వాటిలో సూచించిన ప్రకారం సాగు చేసే పంటలకు ఎరువులు వాడుకోవాలి అన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాల అనుసంధానం తో భూసార పరిరక్షణ పథకం క్రింద రైతులకు ఫలితాలకు సంబంధించిన కార్డులను అంద చేశారు.ఈ కార్యక్రమంలో రైతులకు భూ సార పరీక్ష కార్డు వల్ల కలిగే ఉపయోగం ఎరువుల ను ఏ విధంగా వాడుకోవాలి, ఎంత మేరకు వాడుకోవాలి అన్న అంశాలను రైతులకు తెలిపారు.రైతు తన పొలం లో భూసార పరీక్షా పలితాల అనంతరం ఏ మేరకు ఏయే పోషకాలు ఎంత మేరకు ఉన్నాయి, తదుపరి సాగు చేసే పంటకు ఎంత మోతాదులో ఎరువులను వాడుకోవాలి అన్న అంశాలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు.ప్రతి రైతు కార్డును భద్రంగా ఉంచుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ విహెచ్ ఏ యన్. రామ సుంధర్ రెడ్డి ,సచివాలయ సిబ్బంది , గ్రామ రైతులు పాల్గొన్నారు

# జ్యోతి క్షేత్రం కట్టడాలు కూల్చడం పై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



విజయవాడ తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి కలిసి ఇటీవల జరిగిన కాశీనాయన ఆలయ నిర్మాణాలను కూల్చివేత ఘటన గురించి జగన్మోహన్ రెడ్డికి వివరించి భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని, ఫారెస్ట్ క్లియరెన్స్ అనుమతులు వచ్చేలాగా కోరుతూ అలాగే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. జగన్ ఆలయ సమస్య తీవ్రతను అర్థం చేసుకొని సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రధానమంత్రిని మరియు కేంద్ర మంత్రులను త్వరలోనే కలిసి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు అలాగే త్వరలో కాశినాయన క్షేత్రాన్ని సందర్శించేందుకు నేను కూడా వస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్లో హనుమంతు రెడ్డి, రామకృష్ణారెడ్డి, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, పార్టీ నాయకులు మేరెడ్డి రామ్మోహన్ రెడ్డి, గంటా రమణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విచారణకు హాజరైన వైసీపీ కార్యకర్త పవన్

ప్రజాభూమి, పులివెందుల

వైకాపా కడప సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పవన్ కుమార్ ను పులివెందుల పోలీసుల ఎదుట విచారణకు బుధవారం హాజరయ్యారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో రెండో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్ పై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పులివెందుల పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తులసి నాగప్రసాద్ పవన్ కుమార్ ను విచారించా రు. అనంతరం 41 నోటీసులు అందజేసి ఈనెల 30వ తేదీ విచారణకు హాజరుకావాలని పవన్ కు సూచించారు

# తిమ్మాపురంలో ఎంపీడీవో విస్తృత పర్యటన

ప్రజా భూమి మద్దనూరు



మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఎంపీడీవో ముకుంద రెడ్డి బుధవారం విస్తృత పర్యటన చేసి పలు ప్రభుత్వ కార్యాలయం సందర్శించారు. తిమ్మాపురం గ్రామంలో గ్రామ సందర్శనం కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు పిసి, ఉపాధి హామీ పని, ఎలిమెంటరీ స్కూలు, అంగన్వాడి స్కూల్, సచివాలయం, గార్బేజ్ కలెక్షన్, సందర్శించి సంబంధిత అధికారులకుపలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోహన్ రాజా సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుల మధ్య ఆధిపత్య పోరు

ప్రజాభూమి, వేముల



కడప జిల్లా వేముల మండలంలోని టీడీపీలోఆధిపత్య పోరు నెలకొంది. టీడీపీ పార్లమెంటరీ కార్యదర్శి మైసూరా రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి మధ్య వైరం నెలకొంది. బుధవారం గ్రావెల్ పనుల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణ నెలకొన్నది.విషయం తెలుసుకున్న పులివెందుల డిఎస్పీ ఇరువురికిసర్దిచెప్పడంతో రెండు వర్గాలు అక్కడినుంచి వెళ్లిపోయాయి. టిడిపి ఘర్షణ పై మీడియా సమావేశంలో సీఐ మాట్లాడుతూ, మండల గొందిపల్లె లోని పులివెందుల – కడప ప్రధాని రహదరి నుంచి పొలాలకి వెళ్ళే దారిని గత ప్రభుత్వంలో 20లక్షల రూపాయల మట్టి రోడ్డు కొరకు నిధులు మంజూరు అయ్యాయని కాంట్రాక్టర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. గొందిపల్లి గ్రామంలోని ఎమ్మెల్సీ వర్గీయుడు తెదేపా నాయకుడు బొజ్జ మైసూరా రెడ్డి గత ప్రభుత్వంలో పూర్తయిన మట్టి రోడ్డును మరల రోడ్డు వేయడానికి 5 లక్షల రూపాయలు నిధులతో అప్రూవల్ తెచ్చుకున్నాడు. బుధవారం రోడ్డు వేయడానికి టిప్పర్లు, హిటాచి మిషన్ తీసుకెళ్తుండగా అదే గ్రామానికి చెందిన తెదేపా మండల యువత అధ్యక్షుడు ఆసం విశ్వేశ్వర్ రెడ్డి అతని అనుచర వర్గం రోడ్డు పనులు జరగకుండా అడ్డుకున్నారని వేముల పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్కే వ్యాలీ సి ఐ ఉలసయ్య తెలిపారు. అదేవిధంగా తెదేపా ఎమ్మెల్సీ వర్గీయుడు సాంక్షన్ ఆర్డర్ వచ్చిన చోట యధావిధిగా రోడ్డు వేసుకోవచ్చని సి ఐ వివరించారు. పంచాయతీ రాజ్ ఏఈని వివరణ కోరగాపంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్లా మాట్లాడుతూ 2024 డిసెంబర్ లో జడ్పీ నిధుల కింద రోడ్డు వేసుకోవడానికి అనుమతులు వచ్చాయని అనుమతులు వచ్చిన చోట మాత్రమే మట్టి రోడ్డును పూర్తి చేసుకోవాలని ఏఈ తెలిపారు. ఇరువర్గాలు గుంపులు గుంపులుగా ఏర్పడ్డ సమాచారాన్ని తెలుసుకున్న డి.ఎస్.పి మురళి నాయక్,సిఐ ఉలసయ్య,ఎస్సై ప్రవీణ్ కుమార్ , పోలీసు సిబ్బంది సంబంధిత అధికారులు గుంపులుగా ఏర్పడిన తెదేపా కార్యకర్తలను చదరగొట్టి సంఘటన స్థలం నుంచి వెను తిరిగి పంపారు.

# పిల్లల్లో నైపుణ్యాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

ప్రజాభూమి, వేంపల్లె

పిల్లల్లో నైపుణ్యాభివృద్ధే లక్యంగా అంగన్వాడీ టీచర్లు పని చేయాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్లు నాగ సుభాషిణి, సుభద్ర లు పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని ఉర్దూ పాఠశాలలో చక్రాయపేట మండలంలోని ఆయా గ్రామాల్లో పని చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు పులివెందుల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ భీ – పడాయిభీ అనే వాటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థ ద్వారా ఇటు పిల్లల్లోనూ, గర్భిణీల్లోనూ పోషకాలతో కూడిన ఆహరంతో పాటు వారి జీవన విధానంలో మార్పులు తెచ్చేలాగ ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసిందని చెప్పారు. పిల్లల ఆకర్షించేలా ఆట పాటలతో విద్యను నేర్పించాలని కోరారు. బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి చిన్నారికి ప్రతిరోజూ కనీసం రెండు గంటల పాటు నాణ్యత గల ప్రీ-స్కూల్ బోధన అందించాలనే లక్ష్యంతో ఈ శిక్షణ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమం కొత్త విద్యా విధానం యొక్క సూత్రాలకు అనుగుణంగా, మాతృభాషలో విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. భారత దేశంలో గ్రామీణ పిల్లల సంరక్షణ కేంద్రం అంగన్వాడీ కేంద్రాలు అన్నారు. ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, బాల్య విద్యను అందించడంలో అంగన్‌వాడీలు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె సూపర్ వైజర్ స్వర్ణలత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జడ్పిటిసి రవికుమార్ రెడ్డికి మాతృ వియోగం

## - పలువురు వైఎస్ఆర్సిపి నేతలు నివాళులు

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి జెడ్పిటిసి సభ్యులు ఎం. రవి కుమార్ రెడ్డి కి మాతృవియోగం కలిగింది. గత కొద్ది రోజులుగా తీవ్ర అస్వస్థతో బాధపడుతున్న తల్లి మాచిరెడ్డి. లక్ష్మీనరసమ్మ (84) బుధవారం కడప లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో కన్నుమూశారు. లక్ష్మీ నరసమ్మ పార్థివదేహాన్ని స్వగృహమైన వేంపల్లి మండలం గిడ్డంగివారిపల్లె గ్రామానికి తరలించారు. అనంతరం కుమారులు మాచిరెడ్డి. రామకృష్ణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, కుమార్తెలు కళావతి, హరిప్రియ లు స్వగృహానికి చేరుకొని కంటతడి పెట్టారు. అనంతరం కందుల ఇంజనీరింగ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ అధినేత చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు, మునేష్, దస్తగిరి, వైయస్సార్సీపీ నాయకులు సింగారెడ్డి. రామచంద్రారెడ్డి, గరిసా. వెంకట రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677